

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 22 జనవరి 2023

పాలడుగు రైతు సంఘానికి రూ.5.80 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్ పీవో) అభివృద్ధి కోసం నల్లగొండ మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ ఎస్.జూలియన్ శనివారం రూ.5.80 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జూలియన్ మాట్లాడుతూ రైతులంతా ఐక్యంగాఉండి సొసైటీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. సంస్థ చేసిన ఆర్థిక సాయంతో వరి, పత్తి చేలకు పురుగుల మందులు పిచికారి కోసం కొనుగోలుచేసే డ్రోన్ యంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి సొసైటీ అధ్యక్షుడు వల్లపు సైదులు, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, డైరెక్టర్లు ముక్కామల మత్స్యగిరి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, అంతటి వెంకటయ్య, మరి పెళ్లి యాదయ్య, సంఘం సీఈవో నర్సింహాచారి, ఉప్పలయ్య, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీకే విద్యార్థుల బృందం సందర్శన

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞానకేంద్రం(కేవికే)ను మిర్యాలగూడ చైతన్య హైస్కూల్‌కు చెందిన 8, 9వ తరగతి విద్యార్థుల బృందం ఆధునీక వ్యవసాయంపై అవగాహన పొందడానికి గాను కేవీకే గడ్డిపల్లిక్షేత్రాన్ని సందర్శించిందని ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లవకుమార్ తెలిపారు..ఈ పర్యటనలో విద్యార్థుల బృందానికి, భూసార పరీక్షాకేంద్రం, జీవన ఎరువుల ఉత్పత్తి విభాగం, అజోల్లా సాగు, మిశ్రమ చేపలపెంపకం, వర్మీ కంపోస్ట్, వర్మీవాష్, ప్రోట్రేలలో కూరగాయల పెంపకం, పూలనారు మొక్కల పెంపకం, పట్టుపురుగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, వరిసాగు మొదలగు క్షేత్రాల గురించి కెవికె శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, ఏ.కిరణ్, టి.మాధురి,సీహెచ్.నరేశ్, డి.నరేశ్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నర్సిరెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, లతీఫ్,అధ్యాపకురాలు వాణి, 85 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరిని కదిలించినా కన్నీరే...



- కాటికి కాళ్లు చాపాము ..నిల్వ నీడ లేక పోతున్నాం..
- బస్వాపురం ప్రాజెక్టు ముంపునకు గురవుతున్న తిమ్మాపురం నిర్వాసితుల ఆక్రందన

నవతెలంగాణ - భువనగిరి

ఒక ఊర్లో ప్రమాదమో లేక మృతి చెందితే ఆ కుంటుంబం లేక ఆ బంధువులు ఏడుస్తూ ఉంటారు. కాని బిఎన్. తిమ్మాపురం ఊర్లోని ఏ ఒక్కరిని కదిలించినా కన్నీరే కారుస్తున్నారు. ఎడుపును ఓదర్చలేక పోతున్నారు. వృద్ధులను కదిలిస్తే కాటికి కాళ్లు చాపామని నిల్వ నీడ లేక పోతున్నామని ఆక్రందనకు గురవుతు న్నారు. ఉత కర్రలతో కన్నీరుతో కలెక్టరేట్‌కు వచ్చారు. 'కలెక్టరు మా ఆడమనిషే నంట గదా మా బాధ అర్థం చేసుకుంటాదని కొండంత ఆశతో వచ్చినాము' అని మొరపెట్టుకున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురంలో 2014లో 11.03 క్యూబిక్ మీటర్ల భారీ నీటిపారుదల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు పరిహారం కోసం 54 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం నుంచి హామీ లభించడం లేదు. దీక్షలో భాగంగా ఇప్పటికే వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వాసితులు చేపడుతునే ఉన్నారు. 2019 ఫిబ్రవరిలో భూసేకరణ నోటిఫికే షన్ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు ముంపు బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించలేదు. దీంతోపాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ డబ్బులు సైతం ఇవ్వకపోవడంతో నిర్వాసితులు ఆగ్రహంతో ఉన్నారు. రిజర్వాయర్‌లో సర్వం కోల్పోతున్న తమకు పరిహారం విడతల వారీగా కాకుండా ఒకే సారి చెల్లిస్తే ఎక్కడైనా వెళ్లి జీవిస్తామంటున్నారు. రిజర్వాయర్ నిర్మాణం తుది దశ పూర్తి కావొచ్చినా పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారు. 1,724 ఎకరాలకు నోటిఫికేషన్ ఇందులో 700 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, 400 ఎకరాలు పరస్పర అంగీకారం ద్వారా అధికారులు సేకరించారు. ఇందుకోసం పరిహారం కింద రైతులకు రూ.107 కోట్లు చెల్లించారు. 1,022 ఎకరాల సేకరణకు జనరల్ అవార్డు ప్రకటించారు. ఇందుకోసం రూ.198 కోట్లు అవసరం కాగా



డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారు. తొలి విడతలో చెల్లించిన డబ్బులతో కొందరు భూములు కొనుగోలు చేయగా మరికొందరు వ్యాపారం తదితర అవసరాలకు సాగుతున్నాయి.

ఒక అడుగు ముందుకు మూడు అడుగులు వెనుకకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

ముంపు గ్రామం కోసం భువనగిరి మున్సిపా లిటీ పరిధిలోని హుస్సేనబాద్ గ్రామ శివారులో ఇందిరమ్మ కాలనీ ఎదురుగా లే అవుట్ చేస్తున్నారు. సుమారు 1,058 మంది అర్హులను గుర్తించి వారికి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇండ్లు నిర్మించుకోవడానికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది. ఇండ్లు కోల్పోయిన 650 మందికి రూ.50 కోట్లు చెల్లించారు. ఇంకా 408 మందికి రూ.30 కోట్లు రావాలి, ఇంటి నిర్మా ణానికి రూ.7.61 లక్షల చొప్పున ప్యాకేజీ ఇవ్వగా అది కాస్త ఖర్చయిపోయింది. లేఅవుట్ పూర్తి కాకపోవడంతో ఇల్లు నిర్మించు కోలేకపోయామని, చేతిలో ఉన్న డబ్బంతా ఖర్చయినట్లు నిర్వాసితులు వాపోతున్నారు. లేఅవుట్ అభివృద్ధి, మౌలిక వసతుల(రోడ్లు,విద్యుత్ దీపలు, మురుగుకాల్వలు, మంచినీరు) కల్పన కోసం కాంట్రాక్టర్ కు రూ. 45 కోట్లు చెల్లించాల్సిఉంది.

మా గోస అర్థం చేసుకోవాలి
కమలమ్మ, బీఎన్ తిమ్మాపురం



మా గ్రామంలో అన్ని కుటుంబాలు సర్వం కోల్పోతున్నాయి. వారందరికీ నష్ట పరిహారం రావ్వాలి.ఉన్న ఉరు,ఇల్లు,ఆకిలి వదలుతున్న సర్కార్ పైసలు ఇవ్వడం లేదు.రోజు రోజు పిచ్చి పట్టుకుంటుంది.ఎటు పాలు పోతాలే. మరొక చోట ఇల్లు నిర్మించి ఇవ్వాలి. పరిహారం డబ్బుల కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఇంకెంత కాలం ఆపుతారు. మా గోస అర్థం చేసుకొని త్వరగా పైసలియ్యాలే.

నష్టపరిహారం ఒకేసారి చెల్లించమని నిర్వాసితులు నివేదిక పంపించాం. కలెక్టర్ పమేలా సత్పతి.



నష్టపరిహారం ఒకేసారి చెల్లించాలని నిర్వాసితులు అడుగుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపించాం . ఆర్ అండ్ ఆర్ ప్యాకే జీలో ఇప్పటికే రూ 50 కోట్లు చెల్లించాం. మిగిలిన వారికి రూ.30 కోట్లు ఇవ్వాలి. వాటిని త్వరలోనే చెల్లిస్తాం. పునరావాస గ్రామం కోసం లే అవుట్‌ను అభివృద్ధి చేస్తున్నాం. గ్రామ సభ నిర్వహించి ఇండ్ల స్థలాలను త్వరలోనే కేటాయిస్తాం.

పార్లమెంట్‌లో కనీస వేతన చట్టం చేయాలి

- కేరళ మాదిరిగా రోజు కూలి రూ.800 ఇవ్వాలి
- వ్యకాస నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో జూలకంటి, నాగయ్య



నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్‌లో కనీస వేతన చట్టం చేయాలని మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కేరళ ప్రభుత్వం మాదిరిగా రూ.800 రోజువారి కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా వెంటనే చట్టం చేయాలన్నారు. పొద్దంతా కష్టపడిన వ్యవసాయ కార్మికులకు తిండి దొరకడం కష్టంగా మారిందని వాపోయారు. సంపద సృష్టిస్తున్నా అర్ధాకులతో అలమటిస్తున్న పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వాలు వారి బతుకులు మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సంక్షేమ పథకాలు వారికి అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు గడుస్తున్నా కనీస వేతన జీవో చట్టం అమలు చేయకపోవడం కారణంగా వ్యవసాయ కార్మికులు వెట్టిగా మగ్గుతున్నారన్నారు. 2013లో అప్పటి ప్రభుత్వం కనీస వేతన జీవో తీసుకొచ్చినప్పటికీ అది అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేండ్లకు ఒకసారి చట్టం సవరణ, మార్పులు చేయాల్సినప్పటికీ ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జీవోను మార్చాలని ఉన్నా ఏండ్లు గడుస్తున్నా అది అమలు కావడం లేదన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిదని, ఆర్థిక పరిస్థితి లేకపోవడం కారణంగా ఇల్లు నిర్మించుకోలేదని, ఇప్పుడు అస్థలాలను ప్రభుత్వం లాక్కోవడం సరైనది కాదన్నారు. పేదలందరికీ రూ.5 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అరులైన వ్యవసాయ పేదలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కార్మికు ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే ఇవ్వాలని, రెవెన్యూ సదస్సు నిర్వహించి వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి ఉపాధి లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని, వ్యవసాయ కార్మికులు బలమైన ఉద్యమాలు చేసి తిప్పి కొట్టాలన్నారు. వ్యవసాయంలో యంత్రాలు రావడం వలన కూలీలకు పని దినాలు తగ్గిపోయాయని వాపోయారు. ఉపాధి పథకంతో పాటు ఆహార భద్రత కల్పించే విధంగా చట్టం చేయాలన్నారు. రేషన్ షాపులలో 18 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఐద్వా సీనియర్ నాయకురాలు గాదె పద్మ, గోవర్ధనమ్మ, సీతారాములు, వ్యకాస జిల్లా నాయకులు బొజ్జ చిన్న వెంకులు, పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్, రెవిడాల భిక్షం, గోపి, హనుమంతు, రంగనాయక్, అలివేలు, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా



నవతెలంగాణ-మునగాల

మునగాల మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని కోదాడ శాసన సభ్యుల్యు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం ఎంపీపీ ఎలకా బిందు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు.పనులలో అధికారులు అలసత్వం వహించరాదని చెప్పారు. అధికారులు గ్రామాల్లోని సమస్యలను గుర్తిం చి వాటిని పరిష్కరించాలని సూచించారు .గ్రామాలలో మౌలిక సదుపాయాలు పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్ర జా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కొక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్ చందా చంద్రయ్య పీఏసీఎస్‌లకు యూరియాను మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ప్రయివేటు ఎరువుల వ్యాపారులకు లావు యూరియాను అందిస్తూ సింగిల్ విండోలకు సన్నరకం యూరియా అందించడం ఏంటని ప్రశ్నించారు.గణపవరం వాగు బ్రిడ్జికి పగుళ్ళు వచ్చి ఇనుప సువ్వులు తేలి ప్రమా దాలు జరుగుతున్నాయని సభ దృష్టికి తెచ్చారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.సమభావన సంఘాలకు పావలావడ్డీ రుణం అమలు కావడం లేదనిచెప్పారు.మీ గ్రామాల్లో ఇంకా ఎమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులను వేదిక సాక్షిగా అడిగారు.అంతకు ముందు వివిధ శాఖల అధికారులు తూతూమంత్రంగా ప్రగతి నివేదికలు చదివి చేతులు దులుపుకున్నారు.ఈ సమావేశంలో ఎంపీపీ ఎలకా బిందు నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ గుగులోతు కృష్ణానాయక్, మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్‌కుమార్, కొక్కిరేణి, మునగాల,తాడ్వాయి, ఆకుపాముల సింగిల్ విండోచైర్మెన్లు చందా చంద్రయ్య, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వల్లపురెడ్డి రామి రెడ్డి, మునగాల సర్పంచ్ చింతకాయ ల ఉపేందర్, మునగాల ఎంపీటీసీలు వుప్పల రజిత, జానికిరెడ్డి. కాసర్ల కల్పన శ్రీనివాసరావు, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధించిన అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి వైద్య



ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ శ్వేత , సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు. జనవరి 19,20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజుల్లో 3,81,426 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 97,335 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశామని అన్నారు.ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని సీఎస్ తెలిపారు. ప్రతి రోజూ రాత్రి 9.15 లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు.జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్ లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మేరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.రాష్ట్రంలో నిర్వహించిన 2 రోజులు క్యాంపులో 11 జిల్లాల పరిధిలో 53% పైగా కళ్ళద్దాల పంపిణీ/ఆర్డర్ అవసరమయ్యాయని, కొన్ని జిల్లాలో తక్కువగా కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, దీని పై శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు.జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపుల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రాబోయే 15 రోజుల్లో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాలు ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకుని చిన్న చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్ ను కలెక్టర్ లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారిగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, డీపీఓ యాదయ్య,సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, కౌలురైతుల సంఘం రాష్ట్ర నాయకులు దుగ్గి బ్రహ్మం డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలో జరిగిన రైతుసంఘం సభ్యత నమోదులో వారు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు .ప్రస్తుత సీజన్ గాను రైతులకు పిఎసిఎస్ ద్వారానే కాకుండా ఫర్టిలైజర్ దుకాణాల్లో కూడా యూరియాను విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక దొడ్డు రకమైన యూరియాను సరఫరా చేయాలని ప్రస్తుతం అందజేస్తున్న సన్నరకం యూరియా వల్ల రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు గతంలో మాదిరిగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాశం వీరబాబు, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, యల్లావుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలుకు చర్యలు




- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఫిబ్రవరి మొదటి వారం నుండి జిల్లాలో 3 కేంద్రాల ద్వారా కందుల కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబర్ లో జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా మార్క్ఫెడ్ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, స్టేట్ వేర్ హజింగ్, సహకార శాఖ సిబ్బందితో ఆయన కందుల కొనుగోలును సమీక్షించారు . ఫిబ్రవరి మొదటి వారం నుండి కందులు మార్కెట్లోనికి రావడం జరుగుతుందని, జిల్లాలో మోత్కూర్, ఆలేరు, భువనగిరి వ్యవసాయ మార్కెట్ల ద్వారా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్ సొసైటీల సిబ్బందికి కొనుగోలు సంబంధించి మార్క్ఫెడ్ వారు శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో 1077 మెట్రిక్ టన్నులు కొనుగోలుకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని, క్వింటాలుకు రూ.6600 మద్దతు ధర నిర్ణయించినట్టు తెలిపారు. రైతులు కందులు నాణ్యతా ప్రమాణాలతో మార్కెట్‌కు తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -బీబీనగర్



తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాలలో ప్రవేశమునకు దరఖాస్తుల వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి శనివారం ఆవిష్కరించినారు,సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పించిన ఆర్మీ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ ఎస్ రజిని, కళాశాల ప్రిన్సిపల్ కే స్పందన, కళాశాల అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023-24 కు సంబంధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కోసం ఫిబ్రవరి 5వ తేదీలోగా tgtwgurukulam.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌సీఓ లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సూర్యాపేట, దేవరకొండ, నల్లగొండ ప్రాంతాలలోని మహిళ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 5వ తేదీన ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఇతర వివరాలకు 8919819275, 7901097709 ను సంప్రదించాలని పేర్కొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

ఆదివారం 22 జనవరి 2023

అడ్మిషన్స్ కోసం మైనార్టీ గురుకుల పాఠశాలను సంప్రదించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో ఉన్న మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్ కోసం సంప్రదించాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. శనివారం పాఠశాలలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతిలో, కళాశాలలో ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులకు సీట్లు ఉన్నాయని చెప్పారు. అడ్మిషన్ కోసం ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తోపాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మూలాన మగ్దుమ్, ముఫ్తి ఇమ్రాన్, వలిఉల్లా, అహ్మద్ చావూస్, అబ్దుల్ అల్లం, బీఆర్ ఎస్ నాయకులు ఫహీమ్, హబీబ్, ఇలియాజ్, ఇమాం, అజీమ్, మౌలానా కలిమోద్దీన్, పాఠశాల కోఆర్డినేటర్ నూర్జహాన్ కళాశాల కోఆర్డినేటర్ పద్మ, టీచర్ తనియా, వార్డెన్ వసీమా పాల్గొన్నారు.

సుందర్‌నగర్‌లో సమస్యలు తెలుసుకున్న సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని సుందర్‌నగర్‌లో శనివారం సీపీఐ(ఎం) బృందం సమస్యలు తెలుసుకుంది. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో వార్డులో వీధి వీధిలో తిరుగుతూ సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుందర్‌నగర్‌లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. ప్రతిరోజు మంచినీరు అందేలా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కాలనీ శివారు ప్రాంతాల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాతల సహకారంతో కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్



రూమ్‌లు ఇవ్వాలని, ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రజలు సమస్యలపై జూలకంటి రంగారెడ్డికి దరఖాస్తులు అందజేశారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిరంతరం ఉద్యమాలు చేస్తుందని, ప్రజలు సీపీఐ(ఎం)కు అండగా నిలవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రేమిడల పరుశురాములు, మాజీ కౌన్సిలర్ చెనగని యాదగిరి, పల్లా బిక్షం, ఆకారపు రాములు, కోడిరెక్క మల్లయ్య, ఇద్దయ్య, బొంగరాల వెంకటయ్య, బంటు రామారావు, మంద రాజు, వజ్రగిరి అంజయ్య, అంజయ్య, క్రాంతి, సైదులునాయక్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన చట్టాలతో డైరీ తీసుకురావడం అభినందనీయం

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి
- మహనీయుల అడుగుజాడల్లో నడవాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా, సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని, కేవీపీఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ, క్యాలెండర్ తీసుకరావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని, దళిత బంధు ఒక వరమన్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర గతిని మార్చిన మార్క్స్ జీవిత లక్ష్యమైన దోపిడీ లేని సమాజాన్ని, ప్రపంచంలో ఎక్కడా లేని దుర్మార్గమైన కుల వ్యవస్థను రూపుమాపడానికి తమ సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకంలో సామాజిక ఉద్యమాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశంలో మనోభావాల పేరిట మనుషులపైన జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు ప్రజల ప్రశాంతతను దెబ్బతీస్తాయని ఆవేదన చెందారు. రెచ్చగొట్టడం, విద్వేషాలు రగిలించడం ఎవరు చేసినా తప్పేనన్నారు. సామాజిక, ప్రజాస్వామిక హక్కులు దేశ రాజ్యాంగం కల్పించిందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కేవీపీఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. ఒక గొప్ప సిద్ధాంతం స్పష్టమైన



కార్యాచరణతో కేవీపీఎస్ అనేక విజయాల సాధించిందన్నారు. సామాజిక అనిచివేతకు, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా కేవీపీఎస్ నిర్మించే అన్ని పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు జరిగితే ఉద్యమిస్తున్న యువతరం నేడు మనువాదం ద్వారా మన రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదంపైన సంఘటిత ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలన్నారు. గత 15 ఏండ్లుగా కేవీపీఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరనాయక్, డీఎంహెచ్ఓ అనిమల్లా కొండలరావు, ఎస్టీ కార్పొరేషన్ డీడీ రాజకుమార్, ఎస్సీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ జయపాల్, ఎస్సీ కార్పొరేషన్ సూపరిండెంట్ రాజు, కేవీపీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరిషరాములు, కోడిరెక్క రాధిక, జిల్లా ఆఫీసు బేరర్స్ గాదే నరసింహ, బొల్లు రవీందర్, పెరికే విజయకుమార్, కోడిరెక్క మల్లన్న, జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, చిలుముల రామస్వామి, దండూ రవి, తేలగమల్ల మాధవి, దేవరకొండ వెంకటయ్య, మల్లెపల్లి కృష్ణ, బొల్లంపల్లి రవి, అరవిందు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ-నల్లగొండ

పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రేమా రాజేశ్వరి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలన్నారు. తదితర విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లకి పాలన సౌలభ్యం కోసం కంప్యూటర్, చైర్స్ ఇతర సామగ్రి అందజేశారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా . కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 55 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ



సమావేశంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాద్‌రావు, డీఎస్పీలు మోగిలయ్య, రమేష్, నరసింహారెడ్డి, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా...

చిట్యాల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన జే.లింగయ్య సతీమణి జయశ్రీకి రూ.2 లక్షల చెక్కు, మర్రిగుడా పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అకాలమరణం పొందిన కానిస్టేబుల్ సైదులు సతీమణి మానసకి రూ.3,81,520 ల చెక్కును ఎస్పీ రేమ రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్‌శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

అంగన్‌వాడీకేంద్రాల్లో తనిఖీ

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నాసిరకం సరుకులతో సంపూర్ణ ఆరోగ్యం ఎలా? 40 రోజులుగా పాలు బంద్ అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో శనివారం ప్రచిత్రమైన కథనానికి ఐసీడీఎస్ నకిరేకల్ సీడీపీఓ అస్రా అంజుమ్ శనివారం మండల పరిధిలోని ఎడవల్లి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కేంద్రంలో ఉన్న బాలామృతం, పప్పు, గుడ్లను పరిశీలించారు. లబ్ధిదారులకు అందుతున్న సంపూర్ణ ఆరోగ్యం పై రికార్డును పరిశీలించారు.



రైతుల ఆత్మహత్యలు నివారించడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-చిట్యాల

కేంద్ర ప్రభుత్వం రైతులకు కొత్తగా తెచ్చిన నల్ల చట్టాలను దొడ్డిదారిన ప్రవేశపెట్టే ప్రయత్నాలను నిరశిస్తూ ఈ నెల 26 వ తేదీన జరిపే రైతుల ట్రాక్టర్ ర్యాలీని జయప్రథం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు అరూరి శీను విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శనివారం జరిగిన రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రైతులు జరిపే ఆందోళనలలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో రైతుల బారీ ట్రాక్టర్ ర్యాలీ తలపెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్తు ఇస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతూ కొత్త విద్యుత్ సంస్కరణలను వేగవంతం చేస్తుందని విమర్శించారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ సర్కార్ ప్రజలపై మెయలేని బారాలు మెపారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలు నివారించటంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, బెలిజ మల్లయ్య, కందుల అనిత, కురుపటి లింగయ్య, రూపని రాములు, యాదయ్య, నరసింహ, మారయ్య, అండాలు, స్వామి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన నిరసిస్తూ రహదారి దిగ్బంధం

నవతెలంగాణ-నకిరేకల్

ఫిబ్రవరి 13న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటను నిరసిస్తూ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వేలాదిమందితో హైదరాబాద్ విజయవాడ రహదారి దిగ్బందిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ఎఫ్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బోడ సునీల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మోడీకి నిజాయితీ ఉంటే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే తేదీ ప్రకటించిన తర్వాతనే తెలంగాణ పర్యటనకు రావాలన్నారు. బీజేపీ చేసిన నమ్మకద్రోహాన్ని మాదిగ జాతి జీర్ణించుకోలేకపోతుందని, మాదిగల ఆగ్రహ జ్వాలలో బీజేపీ కొట్టుకుపోతుందని హెచ్చరించారు. ఫిబ్రవరి 1న ఎల్బీనగర్ నుండి మాదిగల నిరసన యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఫిబ్రవరి 10న హైదరాబాద్ విజయవాడ రహదారిని దిగ్బంధిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ, ఎంజేఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఐ రామ్మూర్తి సస్పెన్షన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అడవిదేవులపల్లి ఇన్‌చార్జి ఎస్ఐ రామ్మూర్తిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి శనివారం ఆదేశాలిచ్చారు. ఎస్పీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, డివిజన్ అధికారులు రామ్మూర్తికి అడవిదేవులపల్లి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఈ విషయం జిల్లా ఎస్పీకి తెలియడంతో సంబంధిత అధికారులను శనివారం జిల్లా కార్యాలయానికి పిలిపించి విచారించినట్లు తెలిసింది. ఎస్పీ ఆదేశానుసారం సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. అనధికారికంగా బాధ్యతలు అప్పగించిన ఉన్నత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని చర్చ జరుగుతుంది.

మట్టి దిబ్బలను వెంటనే తొలగించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న మట్టిదిబ్బలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం



హైదరాబాద్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం హేన్ క్యాప్ డ్రెయిన్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, పాతబస్తీలో చేపట్టిన డ్రెయిన్ వర్క్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, నర్సింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, టీపీఎస్ కే.శివ, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఇతర నిరుద్యోగులకు గ్రూప్-2 పరీక్షకు సంబంధించి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్టు డైరెక్టర్ విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25 లోగా tsbcstudycircle. cgg. gov. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి

- బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శైవ క్షేత్రాల్లో అత్యంత ప్రాధాన్యతగల చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి



బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని చెరువుగట్టులోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయన గట్టుపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను మెరుగు పరచుకునేందుకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ మండపం,కోనేరు,టాయి లేట్ లు పరిశీలించి అధికారులతో ఏర్పాట్లపై చర్చించి సూచనలు చేశారు.

సౌకర్యాలు మెరుగుపరిచేందుకు పనులు వేగవంతం చేయండి

వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పారిశుధ్యం,త్రాగు నీరు,టాయి లెట్‌ల ఏర్పాటులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షణ చేయాలన్నారు. జనవరి 28వ తేదీన ఉత్సవ ప్రారంభం విఘ్నేశ్వర పూజ సాయంత్రం యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం నంది వాహనంపై సేవ, తెల్లవారు ఆదివారం ఉదయం 4 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండపైన, కింద జోన్లవారీగా పంచాయతీ రాజ్‌శాఖ తగినంత సిబ్బందిని నియమించి పారిశుధ్య నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అవసరమైన మేర భక్తులకు కావాల్సిన అని వసతులు, సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు వారు నిర్వహిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీవో జయచంద్రరెడ్డి, డీఎస్పీ నర్సింహారెడ్డి, డీపీఓ విష్ణు వర్ధన్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డీఎం నాగేశ్వర్‌రావు, డీపీఆర్‌వో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ముజీ బుద్దిన్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి, గృహ నిర్మాణ పీడీ రాజ్‌కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ తిరుపతయ్య, ఆలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నవీన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధరలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టండి

చెరువు గట్టు శ్రీ పార్వతి స్వామి జడల రామలింగేశ్వరస్వామి గట్టు పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుకాణ సముదాయాలలో ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని వస్తున్న ఫిర్యాదులపై వెంటనే దేవదాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కలెక్టర్ ప్రత్యేక పూజలు...

శ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు .ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్ కు వివరించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు నిధులు కేటాయించాలని చెరువుగట్టు సర్పంచ్ వినతి



శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలిరానున్న భక్తులకు చెరువుగట్టు గ్రామపంచాయతీ నుంచి సౌకర్యాలు కల్పించేందుకు పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఆ గ్రామ సర్పంచ్ మల్గా బాలకృష్ణ జిల్లా కలెక్టర్ టీ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు గాను గ్రామపంచాయతీ కి నిధులు లేవని అదనంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు స్పందించిన కలెక్టర్ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించాలని సూచించారు.

కంటి వెలుగు శిబిరాలను ప్రతి రోజు పర్యవేక్షించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కంటి వెలుగు శిబిరాలను ప్రతిరోజు పర్యవేక్షించి శిబిరాలలో సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణ పై జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగిన వాటికి కలెక్టర్ వివరణ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు, పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో 3 రోజుల్లో 20,628 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 4,380 మందికి రీడింగ్ కళ్లద్దాలను అందించామని అన్నారు. దృష్టిలోపం అధికంగా ఉన్న వారి కోసం 3,600 ప్రిస్క్రైబడ్ కళ్లద్దాలను ఆర్డర్ చేశామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా డాటా ఎంట్రీలో సమస్యలు ఉత్పన్నం కాకుండా సిబ్బందికి మరోసారి అవగాహన కల్పించాలని అన్నారు. క్యాంపు నిర్వహించే కేంద్రాలలో జనాభా ఆధారంగా కనీసం 60 శాతం రీడింగ్ కళ్లద్దాలను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంచి వెలుతురు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతిరోజు సమయానికి కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం కావాలన్నారు. ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. కొండలరావు, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, డీపీఓ విష్ణు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయండి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఈనెల 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక, వీఐటీలు, అధికారులు, మీడియా, ఇతరులకు సిటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, అర్బన్ తహశీల్దార్‌లకు సూచించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతి సందేశం, ప్రజలను ఉద్దేశించి చదువుటకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు క్రోడీకరించి సందేశం రూపొందించాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో దేశ భక్తి, ఐక్యతకు సంబంధించి స్కూల్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, ఆర్డీఓ జయ చంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వెంటనే ఆర్అండ్‌బీ రోడ్ నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-నల్లగొండ

పనగల్ మండలం బోయినపల్లి గ్రామం నుండి దోరపల్లి వరకు ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శనివారం కనగల్ మండలంలోని రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోయినపల్లి గ్రామం నుంచి దొరెపల్లి గ్రామంకి వెళ్ళే మార్గం కొన్ని ఏండ్లుగా అస్తవ్యస్తంగా ఉందన్నారు. దీంతో గ్రామస్థులు నల్లగొండకి వెళ్లడానికి ఈ రోడ్ చాలా దగ్గరి రోడ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల వ్యవసాయం చేసే రైతులు, కూలీలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే రోడ్ నిర్మాణం చేపడతామని మాట ఇచ్చి విస్మరించారన్నారు. రోడ్డు నిర్మాణం చేయని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కనగల్ మండల కార్యదర్శి కందుల సైదులు, సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ అక్రమ్, మండల కమిటీ సభ్యులు కంబాల శివలిల, పార్టీ సభ్యులు పర్వతం అంజి, శాఖ కార్యదర్శి యధయ్య, నాగరాజు, వెంకన్న, బిక్షం, మహేశ్వరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే దినపత్రిక నవతెలంగాణ దినపత్రికని చింతపల్లి ఎస్టీ సెల్ నాయకులు, ప్రశాంతపురి తండా సర్పంచ్ కేతావత్ బంగారి జగన్, బీఆర్ఎస్ గొల్లపల్లి మండల నాయకులు పరమేష్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గేట్‌లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతి చీకటి కోణాన్ని వెలికి తీసే ఒక మర యంత్రమణి, దిక్కులు నాలుగు అయితే ఉదయం నుంచి సాయంత్రం దాకా నిజ నిజాలు



వెలికి తీసే ఏకైక దినపత్రిక నవ తెలంగాణ దినపత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు కొప్పుల శివరాజ్‌గౌడ్, వార్డ్ నెంబర్ అలంపల్లి శ్రీను, అచ్చ నాయక్, శ్రీనునాయక్, దేవేందర్ తదితరులున్నారు.

సామాజిక వ్యవస్థపై బాలికలకు అవగాహన

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సామాజిక వ్యవస్థ పై బాలికలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని చిన్నా నారాయణపురం గురుకుల పాఠశాలలో ప్రజ్వల ఎన్జీవో సంస్థ ద్వారా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, బాల్యవివాహాలు, అక్రమ రవాణా గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యమ్రానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న మార్పులు అరాచకాలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు అవగాహన చేయాలని సూచించారు .ఈమధ్య కాలంలో మైనర్ వివాహాలు, అత్యాచారాలు ఎక్కువ అవుతున్నందున ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఐసీడీఎస్



నకిరేకల్ సీడీపీఓ అశ్ర అంజూమ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నానారాయణ పురం సర్పంచ్ కొత్త నర్సింహ, సాగర్, బిష్మచారి, గురుకుల ప్రిన్సిపాల్, రమ ప్రజ్వల ఎన్జీవో సురేష్ కుమార్ సూపర్వైజర్లు, సరిత, అంజమ్మ, సునీత, జ్యోతి, మండలంలో అంగన్వాడీ టీచర్స్, గురుకుల పాఠశాల బాలికలు పాల్గొన్నారు. అదేవిధంగా నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రజ్వల ఎన్జీవో సంస్థ ద్వారా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, బాల్యవివాహాలు అక్రమ రవాణా గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడకమల్ల కవిత, ప్రజ్వల ఎన్జీవో సురేష్‌కుమార్, సూపర్వైజర్లు సరిత, అంజమ్మ సునీత, జ్యోతి, అంగన్వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.



చెన్నూరు అనసూయ మృతి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి దేవస్థాన చైర్మెన్ చెన్నూరు నర్సింహారావు భార్య చెన్నూరు అనసూయ(85) హుజూర్‌నగర్‌లోని వారింట్లో మరణించారు. నర్సింహారావు నాలుగేండ్ల కింద మరణించారు. తనజీవితకాలంలో అలయా భివృద్ధికి భర్తకుఎంతో చేయూత నందించింది.మరణవార్త తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి మృతదేహాన్ని శనివారం సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరా మర్శించారు.పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.



దూపహాడ్‌లో పశువైద్య శిబిరం

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని దూపాడు గ్రామంలో మండల పశు వైద్యాధికారిణి బాల్తు శ్రీజ ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు గ్రామాల్లో పశు సంపద పాల ఉత్పత్తితో ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయన్నారు.పశువులు ఈనిన సమయంలో సమీకృత దాణా, ఖనిజ మిశ్రమాన్ని, నీటిని బాగా అందించాలని అన్నారు. ఈ సందర్భంగా 80 పశువులకు సంతాన ఉత్పత్తి చికిత్స నిర్వహిం చినట్టు తెలిపారు.ఈ కార్యక్ర మంలో డాక్టర్లు యర్రంశెట్టి కిరణ్, జయసుధ, వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, గోపాలమిత్రలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



మైహోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లిలో శనివారం మైహోమ్ సిమెంట్ పరిశ్రమ సహకారంతో ఉచితమెగాపశువైద్యశిబిరం నిర్వహించారు.పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో బాగంగాఏర్పాటుచేశారు.ఈ శిబిరాన్ని జిల్లా పశు సంవర్థకశాఖఅధికారి డా.డి. శ్రీనివాస్ రావు, మైహోం సిమెంట్ పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాస్‌రావు, సర్పంచ్ కృష్ణవేణి నరేష్ కలిసి ప్రారంభించారు.గ్రామంలో పశువులకు గర్భకోశ సమస్యలు ఉన్నవాటికి చికిత్సనందించారు.దూడలకు నట్టల మందులను, గొర్రెలకు మందులను, పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ ఉచితంగా పంపిణీ చేశారు. 367 గేదలు,అవులు, 2929 గొర్రెలు, మేకలకు, పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ అందించి చికిత్స చేశారు.ఈకార్యక్రమంలో మైహోం జనరల్ మేనేజర్ పీఅండ్ఏ నాగేశ్వర్‌రావు,అడ్వయిజర్ జగన్నాధరావు,శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ వైద్య అధికారులు సుష్మిత, ఉషా రాణి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని గట్టికల్ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి విద్యార్థిని చిన్నారి బండగొర్ల భవ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా తండ్రి కీ శే. బండగొర్ల సుధాకర్ జ్ఞాపకార్థం శనివారం పాఠశాలలోని 55మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు బహూకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు రంగా జగన్,చిన్నారి తల్లి, బండగొర్ల సుమలత, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్‌రెడ్డి ఔదార్యం

నవతెలంగాణ-సూర్యాపేట

సమస్యల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించుకున్నారు.సమస్యల పై తనను నేరుగా కలిసిన వారికే కాదు, ఆయన దృష్టికి వచ్చిన వారికి చేయూతని అందించడం ఆయన నైజం. తాజాగా మరోసారి జగదీష్ రెడ్డి ఆర్టీసి చిరుద్యోగి పట్ల తన మానవత్వాన్ని చాటిచెప్పారు.సూర్యాపేటకు చెందిన లతీఫ్ ఆర్టీసి డిపోలో శ్రామిక్‌గా విధులు నిర్వహించేవాడు.ఉద్యోగం చేసుకుని భార్యా పిల్లలతో సంసారం వెళ్లదీస్తున్న లతీఫ్ కుటుంబాన్ని విధివిధి వక్రీకరించడంతో రోడ్డు ప్రమాదంలో తన కాలును శాశ్వతంగా కోల్పోయాడు.దీంతో చాలా కాలంగా ఉద్యోగానికి దూరమవ్వడంతో పాటు ఆర్టీసీలో శాశ్వతంగా ఉద్యోగం కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఆర్టీసి అధికారులు కూడా తిరిగి విధుల్లో చేర్చుకోవడానికి ససేమిరా అన్నారు.కుటుంబం కూడా గడవడం కష్టతరంగా ఉన్న నేపథ్యంలో తన దీన పరిస్థితిని శనివారం మంత్రి క్యాంపు ఆఫీస్‌కు వచ్చి మంత్రికి విన్నవించారు.దీంతో మంత్రి విషయాన్ని తెలుసుకున్నారు.అక్కడిక్కడే రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్దన్‌తో ఫోన్‌లో మాట్లాడి లతీఫ్‌ను ఉద్యోగంలో కొనసాగించాలని సిఫార్స్ చేశారు.అంతటితో ఆగకుండా లతీఫ్‌ను చైర్మెన్‌ను కల్పించే బాధ్యతను వ్యక్తిగత సిబ్బందికి అప్పజెప్పారు.మంత్రి సిఫార్స్‌తో ఆర్టీసీ చైర్మెన్‌ను కలవనున్న లతీఫ్ నేడో..రేపో ఉద్యోగంలో చేరే అవకాశం ఉంది. దీంతో లతీఫ్‌తో పాటు అయన కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



గౌడజనహక్కుల పోరాట సమితి ప్రధానకార్యదర్శిగా కేసగాని

నవతెలంగాణ-మోతె

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్,జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన కేసగాని వెంకన్నను మండల ప్రధాన కార్యదర్శిగా శనివారం మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు నియామకపత్రాన్ని వారు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మామిడి సీతారాములుగౌడ్ తనయుడు మామిడి ఉదయ్‌కుమార్ కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి సీతారాములుగౌడ్,నకిరేకంటి మల్లయ్యగౌడ్, చింతలపాటి రవిగౌడ్,రాపర్తి పుల్లయ్యగౌడ్ ,పెద్దజగ్గయ్యగౌడ్ పాల్గొన్నారు.



పెద్దగట్టు దేవరపెట్టెకు ఘనస్వాగతం

నవతెలంగాణ-మద్దిరాల

ఫిబ్రవరి 5 నుండి 9 వరకు జరిగే పెద్దగట్టు జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుడి ఆశీస్సులు పొందాలని మండల యాదవ సంఘం అధ్యక్షుడు గుండాల లింగయ్యయాదవ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా చీకటాయపాలెం నుండి పెద్దగట్టు వరకు మహాయాత్ర సాగిన దేవరపెట్టే యాత్రకు యాదవ నాయకులు ఘనస్వాగతం పలికారని తెలిపారు.వీర్లం చప్పుళ్లతో, జలబిందెలతో మహిళలు పూజలు చేశారు. అనంతరం తెర చీరెల బైకాని పూజారుల సంఘంరాష్ట్ర అధ్యక్షులు మెట్టు వెంకట్‌నారాయణ మాట్లాడుతూ పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి, దేవరపెట్టే మహాయాత్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌యాదవ్, వల్లపు మధుసూదన్‌యాదవ్, కాయిత సతీష్‌యాదవ్, నాగరాజుయాదవ్, మండల నాయకులు వల్లపు రమేష్‌యాదవ్, భూతంచలం, భూతంసాగర్, భూతం ప్రశాంత్,సాగర్, సోమలింగం, భూతం సతీష్‌యాదవ్, చిలివేరు లింగయ్య,దగ్గుల మల్లయ్య పాల్గొన్నారు.



స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని వినతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలో రెండేండ్ల కింద 127 మంది వార్డుసభ్యులను.ఇద్దరు ఎంపీటీసీలు ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని పదవుల నుంచి తొలగించారని, నేటికి ఖాళీ స్థానాల కోసం ఎన్నిక నిర్వహించలేదని, వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆ పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తహసీల్దార్ కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి యాకుబ్ మాట్లాడుతూ మూడేండ్లవుతున్నా వార్డుసభ్యులకు, ఎంపీటీసీలకి ఎన్నికల జరపకపోవడం ఏంటని ప్రశ్నించారు. వార్డుసభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో సర్పంచులు నిర్ణయాలు తీసుకునే విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.వెంటనే 127 వార్డ్ సభ్యులు, రెండు ఎంపీటీసీస్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సీటు ఖాళీ అయితే మూడు నెలలకే ఎన్నికలు జరపారన్నారు.కానీ స్థానిక సంస్థలకు మూడు సంవత్సరాలు జరపకపోవడమేంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో లింగరాజు, ఎలమంద, కాశీ, వెంకటేష్, యాదగిరి, జగన్, రాజు, సైదులు, అచ్చమ్మ సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని జన చైతన్య సభ్యులకు శనివారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన ట్రస్ట్ సభ్యులు వారు స్వతగా రక్తదానం చేయడమే కాకుండా వారి ట్రస్ట్ తరపున అనేకమందికి రక్తదానం చేయించారన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకు న్నారన్నారు.అంతే కాకుండా ఆర్థికంగా లేని పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ కూడా చేస్తున్నారని తెలిపారు.



వ్యకాస ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

- వ్యకాస రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకట్రాములు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫిబ్రవరి 15 నుండి 18 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగే అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ఈ మహాసభకు దేశవ్యాప్తంగా 660 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.మహాసభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీలపై కోతలు పెట్టాలని చూస్తుందని ,వెంటనే ఈ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మోడీ తప్పుడు విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అడ్డూఅదుపూ లేకుండా విపరీతంగా పెరుగుతున్నాయన్నారు.,వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలివ్వకపోను ఉన్న ఉద్యోగాలను రద్దు చేస్తుందన్నారు.అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఎనిమిదేండ్లు గడుస్తున్నా కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తూ యువతకు ఉపాధి లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తెచ్చి రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయాలనే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.కనీస వేతనచట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ప్రయోజనాలకు దెబ్బతీసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు.అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని యథావిధిగా పాత పద్ధతిలో అమలు చేసి,కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి ,రోజు కూలి రూ.600 ఇవ్వాలని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించాలని, సవరించిన జీవోను గ్రామాలలో పగడ్బందీగా అమలు చేసేందుకు అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని కోరారు. రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీకి వేలాదిమంది కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెలిది పద్మావతి, కొదమగుండ్ల నగేష్ రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ పోషణబోయిన హుస్సేన్, సిరికొండ శ్రీను, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,సోమపంగు జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, షేక్ పటాన్,మహబూబ్‌అలీ, మిట్టపల్లిలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర రామ్‌చరణ్, షేక్ సైదా, హుస్సేన్ ,దోసపాటి భిక్షం, కొండమడుగుల వెంకటేశ్వర్లు, రాపోలుసూర్యనారాయణ, గుంజ గోపయ్య, విజయ, పగడాల మట్టేష్, బుడిగె ధనుంజయగౌడ్, హర్యానాయక్, సైదులు, మైలారశెట్టి లింగయ్య, అనగంటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.





గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు వ్యూహం

నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రామీణ పేదరికాన్ని పరిష్కరించడానికి,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరచడమే లక్ష్యంగా 2023-28 గ్రామ విజన్ డాక్యుమెంటరీ రూపకల్పనలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్, తెలంగాణ గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో శనివారం మండలపరిధిలోని సంగెం గ్రామంలో గ్రామంలోని పేదరిక నిర్మూలనపై గ్రా వీఓ కాకులారపు లక్ష్మీ, మల్యాల సుజాత ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం, గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడం, సామాజిక భద్రతను అందించడం వంటి వాటిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్యాల రాములు, బి ఆర్ ఎస్ నాయకులు ఏశమల్ల సృజన్ కుమార్ , ఎం పి టి సి కలకోట్ల ఏలేజర్ , బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జటంగి రవి ,ఏశమల్ల శ్రీను , దుబ్బాక విజయ్ , జటంగి సరిత , దుబ్బాక మార్తమ్మ , జటంగి మల్లయ్య , వీరబోయిన మల్లయ్య , వీరబోయిన సంపత్ , దుబ్బాక సత్తిరెడ్డి ,వీరబోయిన లింగయ్య ,మహిళా సంఘాల సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



నత్తే నయం...!

- కొనసా..గుతున్న రహదారి మరమ్మతులు
- ఐదు రోజుల్లో ప్రారంభంకానున్న జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రం నుండి దురాజ్ పల్లి వరకు గల ప్రధాన రహదారిపై పెన్‌పహాడ్ మండలం దూపహాడ్ నుండి మండల కేంద్రం వరకు మరమ్మతులు జరుగుతుండగా రహదారిపై గల తారును తొలగించడం ద్వారా అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జాన్‌పహాడ్ ఉర్సు ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ రహదారిపై భారీ ట్రాఫిక్ ఉంటుంది.నేటికి ఈ రహదారి పనులు కొనసాగుతుండడంతో జాతరలోపు రహదారి పూర్తవుతుందో లేదో అర్థం కావడం లేదు. సూర్యాపేట, ఖమ్మం, వరంగల్ వైపు నుండి వచ్చే భక్తులు ఇదే మార్గం గుండా ప్రయాణించాల్సి ఉండగా రహదారి ఇదే పరిస్థితిలో ఉంటే మాత్రం ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని, ఇకనైనా అధికారులు దృష్టి పెట్టి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.



ఉచిత పశు వైద్యశిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలోని ఎర్రవరం గ్రామంలో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామసర్పంచ్ వీరేపల్లి వెంకటసుబ్బారావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు,కో ఆప్షన్ సభ్యులు ఉద్దండుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు.60 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశామని డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్, డా.సురేంద్ర, పశువైద్య సిబ్బంది శరత్, వార్డుసభ్యులు హుస్సేన్, నాగయ్య, రైతులు కోదండరావు, వెంకటయ్య, నాగులు మీరా, కోటేశ్వర్‌రావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

జానకిరాములు ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మునగాల మండల విజయరాఘవపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అలువాల జానకి రాములు ఆశయ సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక శ్రీరామ్‌నగర్‌లోని జానకిరాములు నివాసంలో జరిగిన ప్రథమవర్ధంతిలో ఆయన మాట్లాడారు.జానకిరాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా పట్టుకొని నీతి,నిజాయితీగా పనిచేసి పార్టీని బలోపేతం చేసి పేదల పక్షాన పోరాడారన్నారు.మునగాల పరగణా సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడంలో జానకిరాములు ముందు ఒడేవాడని కొనియాడారు. కోదాడ,మునగాల ప్రాంతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పోరాటాల్లో ప్రజలను సమీకరించడంలో ముందుండే వారన్నారు. గ్రామంలోని యువకులు చదువుకుంటే అభివృద్ధి చెందుతారని వారిని వెన్నుతట్టి ప్రోత్సహించి ఉన్నత శిఖరాలను చేరే విధంగా చేశారన్నారు.పేదలందరికి సమాన అవకాశాలు రావాలని,దోపిడీ,పీడన లేని సమ సమాజ స్థాపన కోసం పాటుపడ్డాడని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేసి కూలి రేట్లు పెంపు కోసం కృషి చేసి కూలీల పక్షపాతిగా ఉన్నాడని అన్నారు.రేపాల పీఏసీఎస్‌డైరెక్టర్‌గా ఎన్నికై రైతుల సమస్యలపై పోరాడి రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలను, వ్యవసాయ రుణాలను అందించారన్నారు. జానకిరాములు ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, జె.నర్సింహారావు, చినపంగి నర్సయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, నాయకులు సుధాకర్, జానకిరాములు సతీమణి అలువాల సుశీలమ్మ,కూతురు మంగతాయమ్మ,కుమారులు శ్రీనివాస్, మధుసూదన్,ఉమా రాజశేఖర్, బంధు మిత్రులు, న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

- ప్రజాప్రతినిధులతో గ్రామస్తుల వాగ్వివాదం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామస్తులకు డంపింగ్‌యార్డ్‌తో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరిస్తామని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం అన్నారు.కొన్నేండ్లుగా కోదాడ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌లో వెలువడే దుర్వాసనతో అనేక ఇబ్బందులు పడుతున్నామని దీనిపై అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, డంపింగ్ యార్డ్ వద్ద ఇటీవల గ్రామస్తులు ఆందోళన చేయడంతో ఎమ్మెల్యే కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ డంపింగ్‌యార్డ్‌లో ఉన్న ఇతర అపరిశు భ్రతను వెంటనే పరిష్కరిస్తామన్నారు.ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ లక్ష్యమన్నారు.డంపింగ్‌యార్డ్‌కు సరైన స్థలం దొరకగానే వెంకట్రాంపురం నుండి డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా ఎత్తివేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.రోడ్డు సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు.అన్ని పనులను అతి త్వరలో ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.రేపటినుండి సమస్యకు పరిష్కారనికి మార్గాన్ని చూపుతామన్నారు.స్థలం దొరికే వరకు ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ప్రజలకు హాని కలగకుండా సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రాంపురం గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే....

అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామస్తులు కచ్చితంగా డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రసంగిస్తున్న సమయంలో అనడంతో ఎమ్మెల్యే ఒకంత అసహనానికి గురయ్యారు. పదేండ్లుగా చేయలేని పని నువ్వు ఒక్కడివే చేస్తావా అని చెయ్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకింత ఉధృతకు దారితీసింది, స్థానిక ప్రజాప్రతినిధులతో గ్రామస్తులు మహిళలు వాగ్వాదానికి దిగారు.

ఉరేసుకొని మహిళా ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళ ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికిపాల్పడిన సంఘటన పట్టణంలోని నయానగర్‌లో శనివారం చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కంకణాల ఉషా ఉపేందర్ దంపతులు నయానగర్‌లో నివాసం ఉంటున్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో ఉష కొంత కాలంగా శానిటేషన్ విభాగంలో కాంట్రాక్ట్ స్వీపర్‌గా పనిచేస్తుంది.ఆస్పత్రిలో 30 పడకలు ఉండగా.. 15పడకల హాస్పిటల్ చేశామంటూ సూపరింటెండెంట్ ప్రకటించడంతో ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ విభాగంలో చేస్తున్న ముగ్గుర్ని 20 రోజుల కింద తొలగించారు.తొలగించబడిన వారిలో ఒకరైన ఉష ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.ఆమెపరిస్థితి విషమంగా ఉండడంతో పట్టణంలోని ప్రయివేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉషకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులకు మద్దతుగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ముత్యాలు, బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్,టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ధనమూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో 30 పడకలు ఉండగా ఇప్పుడు 15 పడకల హాస్పిటల్ చేశామని సూపరింటెండెంట్ ప్రకటించడంతో ,ప్రభుత్వాస్పత్రిలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులను అకాలంగా తొలగించారని, దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్న పలానా ఉద్యోగం తొలగిస్తే ఈ ఉద్యోగం మీదనే ఆధారపడిన కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న నాయకులు, 30 పడకలు ఉన్నదానిని 15 పడకలఆస్పత్రిగా మార్చడం సిగ్గుచేటన్నారు.వెంటనే స్పందించి ఉద్యోగం నుండి తొలగించిన వారిని విధులలోకి తీసుకోవాలని, ఉష కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 22 జనవరి 2023

గ్రీటింగ్ కార్డ్స్ పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .



మండలంలోని కొలను పాక గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులకు ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం గ్రీటింగ్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దూసరి గణేష్ ,చిట్టబోయిన ప్రవీణ్ ,పంబాల శివ, క్రాంతి దర్శనం, పెద్ద బోయిన రాజు, ఎల్ల క్రాంతి, పిట్టల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలంలో మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీ రుణాల కోసం మండలంలోని పది గ్రామాల నుంచి 25 మంది దరఖాస్తు చేసుకోగా 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. మోత్కూరు ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకుల మేనేజర్లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గతంలోఏవైనా ప్రభుత్వ స్కీంల నుంచి రుణాలు తీసుకున్నారా, ఇతర ఏవైనా రిమార్కులు ఉన్నాయా అన్నది ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో రవూఫ్ అలీ, ఏపీజీవీబీమేనేజర్ విష్ణువర్ధన్, ఎస్‌బీఐ మేనేజర్ సురేందర్ పాల్గొన్నారు.



కడదాకా కమ్యూనిస్టుగా బతికిన నాగేశ్వరరావు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డి.జహంగీర్

నవతెలంగాణ -అడ్డగుడూర్

సీపీఐ(ఎం) మండల నాయకులు మండల నాగేశ్వరరావు కడదాకా కమ్యూనిస్టుగానే బతికారని, ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. శనివారం నాగేశ్వరరావు భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతగా పని చేసి పార్టీ కార్యక్రమలను అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు నాగేశ్వరరావు అని కొనియాడారు. మండల కేంద్రానికి బునాది గాని కాల్వ విషయంలో అనేక సార్లు కార్యక్రమాలు రూపొందించిన నాయకులు నాగేశ్వరరావు అని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ: మండల నాగేశ్వరరావు విద్యార్థి,యువజన సంఘాలలో పని చేసి నిత్యం ప్రజలకోసం ప్రజలను చైతన్య పరచడం కోసం ప్రజానాట్యమండలిలో రాష్ట్ర స్థాయిలో పని చేసిన నాయకుడు అన్నారు. .నాగేశ్వరరావు ఆశయం సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, తిరుమలగిరి మండల కార్యదర్శి కడెం లింగయ్య, మండల కార్యదర్శి బుర్రు.అనిల్ కుమార్, మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, ఎర్ర భూపాల్ రెడ్డి, కందుల ఐళ్లమళ ,,భూపతి నర్సయ్య, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ పట్ల సామాజిక అవగాహన కోసం స్నేహిత

- రెండో విడత కార్యక్రమం
- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



బాల బాలికల రక్షణ పట్ల సామాజిక అవగాహన కలిపించడం కోసం 'స్నేహిత' రెండవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్నేహిత రెండవ విడత కార్యక్రమానికి సంబంధించి అంగన్వాడీ, సూపర్‌వైజర్లు, సీడీపీఓలతో కూడిన టీం సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల బాలికల భద్రత, సామాజిక సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాలపై జిల్లాలో స్నేహిత అనే కార్యక్రమానికి గతేడాది జూలై 14న శ్రీకారం చుట్టామన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని అందరూ స్వచ్ఛందంగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేశారన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గత జూలై 14 నుండి అక్టోబర్ మాసం వరకు జిల్లాలోని 271 హైస్కూల్స్ లలో 6 నుండి 10 వ తరగతి చదువుతున్న 43 వేల మంది విద్యార్థులకు విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, ఐసీడీఎస్, వైద్య శాఖ, వ్యవసాయ శాఖల అధికారుల సమన్వయంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్నేహిత మొదటి విడుత కార్యక్రమం కస్తూరిబా మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, హైస్కూల్స్‌లలో విద్యార్థులకు రక్షణ, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించామన్నారు. పిల్లలకు కావాల్సిన ధైర్యం, ప్రేరణ అందించడమే స్నేహిత ఉద్దేశమని అన్నారు. అదే స్ఫూర్తితో స్నేహిత రెండవ విడుత కార్యక్రమం ఈనెల 24, 27, 28, 30 తేదీలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రెండవ విడతలో ఒకటి నుండి ఐదవ తరగతి చదివే 221 ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన 17 వేల మంది బాల బాలికలకు మండలానికి 2 చొప్పున ఏర్పాటు చేసిన 38 టీములతో అవగాహన కలిపిస్తున్నట్టు తెలిపారు. టీములో ఇద్దరు అంగన్వాడీ టీచర్లు, ఒక సూపర్వైజర్ ఉంటారని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో స్థానిక ప్రజాప్రతినిధులను మమేకం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మంచి ఆహారం, పరిసరాలపై అవగాహన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్య ప్రాముఖ్యత, ఆత్మ రక్షణ, సోషల్ మీడియాలో జరిగే నేరాలపై జాగ్రతలు తదితర అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల బాధ్యత కూడా చాలా వుందని, వారు కూడా తమ పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు సెల్ ఫోన్లలో ఉపయోగించే ఇంటర్నెట్ యాప్లపై పర్యవేక్షిస్తుండాలని, సోషల్ మీడియా దుర్వినియోగం, వాటి దుష్ఫలితాలపై పిల్లలకు వివరించాలని తెలిపారు. స్నేహిత కార్యక్రమాలపై త్వరలోనే యాప్ తీసుకురానున్నట్టు తెలిపారు. అలాగే శుక్రవారం సభల ఏర్పాటు ద్వారా మాతా శిశువుల ఆరోగ్యం, సంరక్షణ, పోషక ఆహారం పట్ల అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందే టీము సభ్యులు బాల బాలికల స్థాయిలోనే వారికి అర్థమయ్యే రీతిలో అవగాహన కలిగించాలని సూచించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ మాట్లాడుతూ, స్నేహిత మొదటి విడుత కార్యక్రమం ఇచ్చిన స్ఫూర్తితో రెండవ విడుత ప్రారంభించడం జరుగుతున్నదని, అలాగే ప్రభుత్వ పాఠశాలలే కాకుండా ప్రయివేటు పాఠశాలల బాలలకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా ఐసీడీఎస్ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఒక వినూత్న ఆలోచన చేసి స్నేహిత కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారని, మొదటి విడుత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లుగానే రెండవ విడుత కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ విష్ణు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాళు, బాలల సంరక్షణ అధికారి సైదులు, సీడీపీఓలు, అంగన్వాడీ సభ్యులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సత్తిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి పీఏసీఎస్ మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు డొంకెన ప్రభాకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డి, మోర నర్సిరెడ్డి, డొంకెన అశోక్ , పాల సంఘం మాజీ చైర్మన్ మోర రామ్ రెడ్డి, వార్డు సభ్యులు వల్లందాస్ పరమేష్, జిన్నా నరసింహ, జూపల్లి నరసింహ, నకిరేకంటి సుధాకర్ , షాబీర్, కైతపురం ఆంజనేయులు, కరుణాకర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్,జెడ్పి వైస్ చైర్మెన్ బిక్కు నాయక్ కోరారు. శనివారం మండలంలోని బాబుల బాబులా నాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని అద్దాలు, మందులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచ్ మాలోతు రమేష్ నాయక్, ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్సింలు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి,బానోతు భాస్కర్ నాయక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలో ప్యారారం గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను శనివారం ఎంపీపీ చిమ్ముల సుదీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మంజూరు సీసీ రోడ్డును ప్రారంభించామని ,అన్నారు.ప్రభుత్వ విప్ గొంగడి సునీతామహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ రెడ్డి,ఎంపీడీఓ సరిత,సోషల్ మీడియా కన్వీనర్ చింతల మహిపాల్,కార్యదర్శి సురేంద్ర,గ్రామస్తులు శ్రీరాములు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



మనోధైర్యం అవసరం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మానవుడికి మనోధైర్యం అవసరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు .శనివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు శాంపురం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోన్రాజు వెంకటేశ్వరరాజు ,నాయకులు కంతి నాగరాజు ,వెంకటేశ్వర రాజు, మురళి ,అనిల్, ఐలయ్య ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్ లేదని ఫైన్ వేయొద్దని నిరసన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి హెల్మెట్ లేదని ఫొటోలు కొట్టి ఫైన్ వేయొద్దని కోరుతూ యువజన కాంగ్రెస్ ముచ్చుల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ట్రాఫిక్ అధికారులను ఈ విషయంపై నిలదీశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్ళపల్లి రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలని నిరసన

నవతెలంగాణ -ఆలేరు టౌన్



వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలని కోరుతూ ఆవాజ్ పట్టణ కమిటీ, ముస్లిముల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ నాయకులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 1647 లోని 13 ఎకరాల 38 గుంటలు వక్ఫ్‌బోర్డు భూమిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ భూమి విషయంలో హైకోర్టు తీర్పు వక్ఫ్‌బోర్డుకు అనుకూలంగా ఉన్నప్పటికీ తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వివరించారు. దీనివలల్ల కోట్లాది రూపాయల విలువగల భూమి అన్యాక్రాంతమవుతుందన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో భూపాల్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఈవిషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ , మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎంఏ ఎజాస్, ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి.సలీం, మాజీ ఎంపీటీసీ ఎండి.జైనోద్దీన్, గ్రామ మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ మజర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు, ఆవాజ్ జిల్లా నాయకులు బద్రుద్దీన్ , రఫీ , అఖిల్, గౌస్, మహమ్మద్, ఫెరోజ్, రసూల్ , ఖలీలు, మొహమ్మద్ ,ఉస్మాన్ ,ఇమ్రాన్ ఖాన్, సయ్యద్ ,అక్బర్, పాషా ,మహమ్మద్ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామరం



తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారని, దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు ఉచితంగా అద్దాలను మందులు అందజేస్తున్నారన్నారు. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, మండల పార్టీ వెంకటేష్ గౌడ్,ఎంపిడిఓ సరిత,సర్పంచ్ దామోదర్ గౌడ్,ఎంపీటీసీ అనిత కావ్య ఈశ్వర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నే శ్రీధర్, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ శాఖ ఈదులకంటి రాజిరెడ్డి,కార్యదర్శి రామాంజరెడ్డి, వార్డు సభ్యులు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి

- జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషిచేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆ సంఘం మండల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తొర్పునూరి సాయిలుగౌడ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా సుక్క స్వామి, కోశాధికారిగా వనం రుషి, ఉపాధ్యక్షునిగా తమ్మకొండ నవీన్‌కుమార్, గంగాపురం కాటంరాజుగౌడ్, సహాయకార్యదర్శిగా కత్తుల ప్రవీణ్, రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులుగా విశ్వనాథ చంద్రశేఖర్, చింతల గణేశ్, మెట్టు రామచంద్రారెడ్డి, కందగట్ల కృష్ణ, ఉడుగు రమేశ్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్, కత్తుల రవితోపాటు మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జక్క చలమందరెడ్డి, నందగిరి పరమేశ్, కానుగు వెంకటేశ్, బాలనర్సింహ, నల్లంకి మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబానికి ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

- ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శనివారం మృతుని కుటుంబాన్నిప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులు పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాగిర్తి రాజిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సందుల భాస్కర్ గౌడ్, సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి ,ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, కాలే సుమలత ఎడ్ల బాలలక్ష్మి తిరుమలేష్ ,జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, నరేందర్, ప్రమోద్ సింగ్, జానకి రాములు, మోత్కుపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని గంజ్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ హై స్కూల్ లో 8, 9, 10వ తరగతి చదువుతున్న 410 మంది విద్యార్థులకు శనివారం యువ టీం కన్వీనర్ సూదగాని రాజు స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూదగాని రాజు మాట్లాడుతూ 2009 లో స్థాపించిన యువ టీం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామచంద్ర మూర్తి, ఉపాధ్యాయులు పాశం కృష్ణమూర్తి, శ్రీనివాస్, యువ టీం సభ్యులు పొత్నక్ సన్నీ, పట్నం ప్రణయ్, దేశెట్టి సాయి చరణ్, సాల్వేరు మహేష్, ఎదుగని సాయి, జంగిటి వరుణ్ పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠిన చర్యలు

- గుట్ట ట్రాఫిక్ సిఐ శివశంకర్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ శివశంకర్ తెలిపారు .శనివారం పోలీస్ కమిషనర్ చౌహన్ ఆదేశాల మేరకు పట్టణంలోని పాతగుట్ట చౌరస్తాలో నెంబర్ ప్లేట్ లేని,అక్రమ నెంబర్ ప్లేట్ కలిగిన,నెంబర్లు వేసిన వాహనాలను జప్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో వాహనానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కూడా అంతే ముఖ్యమని అన్నారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు మళ్లీ చలాన్లు విధించి,మొత్తం పాత చలాన్లు కలిపి కట్టించడమే కాకుండా,సరైన రీతిలో నెంబర్ ప్లేట్లు వేయించిన తర్వాత వాహనాలను విడుదల చేస్తామన్నారు యాదాద్రి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. చాలావరకు నేరస్తులు నేరం చేసే క్రమంలో నెంబర్ ప్లేట్ తీసేసి తిరుగుతున్నారని అలాంటి నేరస్తులకు అవకాశం ఇవ్వకూడదని,అందుకే స్పెషల్ డ్రైవ్ రెగ్యులర్గా చేస్తున్నామన్నారు.ట్రాఫిక్ పోలీసుల సహకరించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఇన్స్పెక్టర్ యాదగిరి ,ఎస్సైలు మహేష్ ,శ్రీనివాస్ ,శివకుమార్ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రజా దర్బార్‌ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పాలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు.47 దరఖాస్తులు అందాయని తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజాధర్బార్‌కు దరఖాస్తుదారుల హాజరయ్యారు. సంబంధిత అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

కుంట శిఖం భూమి కబ్జా చేసిన రియల్టర్

- తన వెంచర్లో కలిపేసి ప్లాట్లు చేసి అమ్మిన వైనం
- రూ.50 లక్షల విలువ ఉంటుందంటున్న స్థానికులు
- సర్వే చేయించి హద్దురాళ్లు తొలగించిన తహసీల్దార్

నవతెలంగాణ-గుండాల



గుండాల మండల కేంద్రంలోని ఓ రియల్టర్ కుంట శిఖం భూమిని కబ్జా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి తన భూమి పక్కనే ఉన్న కుంట శిఖం భూమిని కబ్జా చేసి తన భూమిలో కలిపేసుకున్నాడు. తన భూమితో పాటు ఆ భూమిని కూడా వెంచర్ చేసి ప్లాట్లు చేసి అమ్మేశాడు.ఆ విషయం ఆనోటా ఈనోటా బయటకు పొక్కడంతో తహసీల్దార్ సర్వే చేయించి కబ్జాకు గురైన కుంట శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గెస్ట్ హౌస్ వెనకాల సర్వే నంబర్ 905లో మేళకుంట శిఖం భూమి ఉంది.కుంట శిఖం భూమిని ఆనుకునే సర్వే నంబర్ 904లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి పట్టా భూమి ఉంది.తన భూమి పక్కనే ఉన్న కుంట శిఖం 10 గుంటల భూమిని తన భూమిలో కలిపేసుకుని వెంచర్ వేసి ప్లాట్లు చేసి అమ్మేశాడు.ఆ భూమి విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.కుంట శిఖంభూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మేడంతో ఈ విషయం కాస్తా బయటకు పొక్కడంతో స్థానికులు కొందరు గుండాల తహసీల్దార్ జ్యోతికి ఫిర్యాదు చేశారు.తహసీల్దార్ సర్వేయర్ తో సర్వే చేయించి కుంట శిఖం భూమి కబ్జాకు గురైనట్టు గుర్తించారు.దీంతో శనివారం తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో క్షేత్రం మీదకు వెళ్లి హద్దురాళ్లు తొలగించి కుంట శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నారు.కొందరు స్థానికుల సహకారంతోనే ఈ తతంగమంతా నడిచిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా ఆ కుంట భూమిలో 5 ప్లాట్ల వరకు వేసి అమ్మేయడంతో వాటిని కొనుక్కున్న వారు తీవ్రంగా నష్టపోయారు. ప్లాట్లు కొనుక్కొని నష్టపోయిన వారు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. ఆమె వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు,రెవెన్యూ సిబ్బంది రాజు,లక్ష్మయ్య,భిక్షం,అనిల్,బాలరాజు తదితరులు ఉన్నారు.

తిమ్మాపురం నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

బిఎన్‌తిమ్మాపురం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



ఉపాధ్యక్షులు జూకటి పోలు (వ్య.కా.స.) డిమాండ్ చేశారు. కోరారు.శనివారం మండలం లోని కందిగడ్డ తండాలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కోల్పోయి దీన స్థితిలో ఉన్న నిర్వాసితులకు గవర్నమెంట్ చట్ట ప్రకారం అక్కడున్న రేట్లు బట్టి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ..ఈ కార్యక్రమంలో రమేష్, సురేష్ ,విజయ్ ,గబ్బి విజయ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో వాసవీ క్లబ్స్ అగ్రగామి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

సామాజిక సేవలో వాసవీ క్లబ్స్ అగ్రగామిగా నిలిచి ప్రతి ఏటా సుమారు 80 కోట్ల రూపాయల సేవలను అందిస్తున్నదని వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్



ఉపాధ్యక్షుడు మాశెట్టి ఉపేందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వడాయి గూడెం గ్రామంలో గల సురేంద్రపురి వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో జరిగిన వాసవీ క్లబ్ యాదాద్రి భువనగిరి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సభ్యులుగా ఉంటూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తున్న సంస్థ వాసవీ క్లబ్ అన్నారు.అనంతరం వాసవీ క్లబ్ యాదాద్రి భువనగిరి నూతన అధ్యక్షునిగా తాటిపల్లి రవీందర్, కార్యదర్శిగా సగ్గుల చంద్రశేఖర్, కోశాధికారిగా మిత్తింటి భాస్కర్ లచే జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ కోటగిరి రామకృష్ణ, క్యాబినెట్ కార్యదర్శి వీరెళ్లి సతీష్ కుమార్, రీజియన్ చైర్మన్ రాయపూడి భవాని, జోన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, వంగవేటి శ్రీలక్ష్మి, సభ్యులు పోకల సోమన్న, పద్మాల ప్రభాకర్, సోమా బనారస్, యడవల్లి ప్రవీణ్, జిడిగం లక్ష్మణ్, బల్లి సోమశేఖర్, బుడమ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన తాటిపల్లి రవీందర్, సుగ్గుల చంద్రశేఖర్, మిత్తింటి భాస్కర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ సీసీ రోడ్డు

నవతెలంగాణ- మోత్కూర్

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం చుట్టూ రూ.8 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి శనివారం ప్రారంభించారు. ఆలయం చుట్టూ సీసీ చేయించాలని ఆలయ కమిటీ సభ్యులు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ను కోరగా ఆయన రూ.8 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని, ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడటంతో పాటు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, ఎన్విరాన్ మెంట్ ఆఫీసర్‌శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కారుపోతుల వెంకన్న, సభ్యులు మొరిగాల వెంకన్న, ఎం. శ్రీను, బుర్ర యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -తుర్కపల్లి

మండల కేంద్రంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో తిప్పారం నగేష్ భవాని దంపతులకు కుమార్తె జన్మదిన సందర్భంగా 25 కిలోల బియ్యం, రూ.500 , జూపల్లి గణేష్ 5 కిలోల పెరుగు బకెట్ అన్నదానానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీ నారాయణ ,అమర్, కళాసికం జగదీష్, భాను ,తిప్పారం బ్రహ్మ చారి, ఆకుల సిద్దులు, పాపుడాల మని , పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పద్యధార పోటీలు

నవతెలంగాణ - భువనగిరి

పట్టణకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగ సంఘభవనంలో భువన భారతి సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భగాయత్ విద్యార్థులకు పద్యధార పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డా.కస్తూరి లక్ష్మీనారాయణ , పాఠశాల ప్రధానాచార్యులు కోటేశ్వర్ రావు మాట్లాడారు. పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్, ఉత్తీర్ణత ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బహుమతి రేకల ఆవారము టీ. కిష్టయ్య, సంస్థ అధ్యక్షులు నరసింహారెడ్డి, సోము సీతాయిల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శ్రీములు నాగమణి, విశ్రాంత ఉద్యోగుల సంఘ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ రేకల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారం జోరు.. సామాన్యుడి బేజారు

- రూ. లక్షకు ఒక రోజుకు రూ.3000 వడ్డీ వసూలు
- ఆలేరు మండలంలో రోజు లక్షల్లో ఆర్థిక లావాదేవీలు

నవతెలంగాణ- ఆలేరురూరల్

సామాన్యుల అవసరాలు వారిగా అవకాశాలుగా మారుతున్నాయి .ఎదుటివారి ఆర్థిక ఇబ్బంది వ్యాపారంగా మారుతుంది .ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో వడ్డీ వ్యాపారం, చిట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోంది. అవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తికి మించి వడ్డీ కడుతూ భౌతికంగా మానసికంగా ఆర్థికంగా కృంగిపోతున్న సామాన్య కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. రోజువారి ఫైనాన్సు ,వారం ఫైనాన్స్ ,నెల వారి వడ్డీ సామాన్యుడి నడ్డి విరిచే విధంగా సామాన్యుని కుటుంబాలకు నరకం చూపిస్తున్న సంఘటనలు ఉన్నాయి ..ఈ దందాలకు అనాధికారిక చిట్టి పాటలు సైతం తోడవుతున్నాయి. ఆయా దందాల్లో అనాధికారికంగా లక్షలు ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి .

సామాన్యుడిపై అధిక దోపిడీ

ఆలేరు మండలంతో పాటు పలు గ్రామాలలో నివసించే ప్రజలు నిరుపేదలు సామాన్యులు మధ్యతరగతి వర్గానికి చెందిన వారు అధికంగా ఉంటారు .వారికి నిత్యం డబ్బులు అవసరం ఉంటాయి దానిని వడ్డీ వ్యాపారులు అనువుగా చేసుకొని సామాన్యుడికి వారం ఫైనాన్స్ ,రోజువారి ఫైనాన్స్ నెలవారి వడ్డీ తదితర పేర్లతో డబ్బులు తీసుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేటు వ్యాపారులు 20 నుండి 25 శాతం వడ్డీ వసూలు చేస్తూ సామాన్యులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రోజువారి ఫైనాన్సులో 10000 రూపాయలు కావల్సి వస్తే రూ.8000 ఇచ్చి ప్రతిరోజు రూ.100 చొప్పున వంద రోజుల్లో 10000 నేరుగా ఇస్తే 120 రూపాయల చొప్పున వంద రోజులు



చెల్లించవలసి వస్తుంది నెల వారి ఫైనాన్స్ 50,000 ఇస్తే 6,500 చొప్పున 10 నెలలు చెల్లించవలసి వస్తుంది. ఈ విధంగా వడ్డీల పేరుతో సామాన్యు నడ్డి విరుస్తూ నిరుపేదలను దోపిడీ చేస్తున్నారు .ఆలేరు మండలంలో కొందరు బడా బాబులు సైతం తమ సహచర వ్యాపారులకు లక్షకు 3000 చొప్పున ఉదయం నుంచి సాయంత్రం వరకు వసూలు చేస్తున్నట్లు ప్రచారం ఇదిలా ఉండగా అప్పు వసూలు చేసే సమయంలో కొందరు దురుసుగా అసభ్యకరంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వడ్డీ వ్యాపారులపై రోజువారి ఫైనాన్సు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సామాన్య ప్రజల జీవితాలను కాపాడాలని పలు సంఘాల నాయకులు కోరుతున్నారు.

వారానికి 2000 కడతాను

బొడ బాబు, శర్బనపురం గ్రామ నివాసి



వారంలో శనివారం రోజున ఒక్కసారి వారం డబ్బులు కడతాను. ముందుగా 30,000 తీసుకుంటాను. అప్పుడే 3000 పట్టుకొని 27,000 ఇస్తాడు. వారానికి 2000 కడతాను .ముందుగా తీసుకున్నప్పుడు ఏం కష్టం ఉండదు .తర్వాత కట్టేటప్పుడు చాలా బాధగా ఉంటది .ఒక్క వారం డబ్బులు లేవంటే ఊరుకోరు. ముక్కు పిండి వసూలు చేస్తారు. కట్టను అంటే ఏమైనా తీసుకెళ్తామని చెబుతారు. పరువు పోతదని ఉద్దేశంతో వారం వారం డబ్బులు కడతాను. వడ్డీలు అధికంగా వసూలు చేస్తారు .సుమారు 100కురూ.5 చొప్పున వడ్డీ అదనంగా పడుతుంది.

వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుంటా

ఎస్సై ఇద్రిస్ అలీ



ఎవరైనా వడ్డీ వ్యాపారస్తులు సామాన్య ప్రజలకు డబ్బులు ఇచ్చి ఇబ్బంది పెట్టినట్లయితే వడ్డీ వ్యాపారస్తులపై కచ్చితంగా చర్యలు తీసుకుం టాను. నా దృష్టికి ఇంతవరకు వడ్డీ వ్యాపారుల ఆగడాలు రాలేదు.గ్రామాలలో ఎక్కడ జరిగిన సమాచారం ఇచ్చినట్లయితే చర్యలు తీసుకుంటాను. ఎవరైనా వడ్డీ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు తీసుకొని మోసపోకండి.



జంతువుల పట్ల ప్రేమ, కరుణతో వ్యవహరించాలి

నవ తెలంగాణ భువనగిరి రూరల్

జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణతో వ్యవహరించాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అన్నారు. శనివారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జంతు హింస నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ఈనెల 14 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న జంతు సంక్షేమ పక్షోత్సవంలో జంతువుల పట్ల ప్రేమ, కరుణ పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు చిన్న వయస్సు నుండే జంతువుల పట్ల కరుణ కలిగేలా, జంతు సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగించేలా పాఠశాలలో వక్తృత్వ, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, పాంప్లెంట్స్ ద్వారా ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోలీసు కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పంచాయితీ అధికారి సునంద, ఎంఇఓ లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరు టౌన్

పురపాలక సంఘంలో శనివారం పట్టణానికి చెందిన ఆలయకి బాలరాజు భార్య ఆలేటి లతా అనారోగ్యంతో మరణించగా పురపాలక సంఘం చైర్మన్ వస్పర్ శంకరయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేశారు. చదువు కండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేటి లింగం, ఆలేటి కిషన్ ,ఆలేటి నరేందర్, తునికి దశరథ, వాడ్డేమాన్ కిషన్ కాలనీవాసులు పాల్గొన్నారు.



కంటి వెలుగుతో చూపును మెరుగుపరచుకోండి

- సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్
- కంటి వెలుగుపై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- రామన్నపేట

గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి కంటి పరీక్షలు చేయించుకుని కంటి చూపును మెరుగుపరుచుకోవాలని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జంగాల కాలనీ, బీసీ కాలనీ, వంజరి వాడ, తదితర వాడల్లో ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. రైతులను, దినసరి కూలీలను కలుసుకొని కంటి వెలుగు కార్యక్రమం పై వివరించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ దేశం గర్వించదగ్గ విధంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో అత్యంత ముఖ్యమైన ప్రజా ఆరోగ్య పథకమైన కంటి వెలుగు కార్యక్రమం అని ఆమె అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, 18 ఏళ్ల వయస్సు పైబడిన వారు, కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరు పరీక్షా కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకుని కంటి చూపును మెరుగుపరుచుకోవాలిసిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పట్టణంలో కంటి సమస్యలపై బాధపడేవారు ఉండకూడదని సదుద్దేశంతోనే వాళ్ళు రైటింగ్ చేయడంతో పాటు ప్రభుత్వ అందించే కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. శరీరంలోని అవయవాలలో కంటి యొక్క ప్రాధాన్యతను వివరించారు.

పాత బావులను పూడ్చాలని వినతి

నవతెలంగాణ -గుండాల

మండలంలోని గంగాపురం గ్రామంలో జనావాసాల మధ్యనున్న రెండు పాత బావులను పూడ్చాలని ఆలేరు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి సర్పంచ్ దార సైదులు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన గ్రామంలోని పాత బావులలో మురుగు నీరు నిల్వడంతో దుర్వాసన,దోమల బాధతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. ఆమె అధికారులతో త్వరలో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం శర్బనపురం గ్రామంలో రామచెర్ల రామనర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. అంత్యక్రియలకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్య నిర్వాహక అధ్యక్షులు సిరిగిరి విద్యాసాగర్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదాపురం సురేష్, మాజీ సర్పంచ్ నరసయ్య ,గడ్డమీది రామచంద్ర, చిలుకు కిష్టయ్య, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు రావాలని హోంమంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-పాలకవీడు



ఈనెల 26 నుండి మూడు రోజులపాటు కొనసాగే జాన్ పహాడ్ దర్గాఉర్సుఉత్సవాలకు రావాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి మహిమూద్‌అలీకి దర్గా ముజవర్ జానిబాబా కోరారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. వక్ఫ్‌బోర్డు చైర్మెన్ మసివుల్లాఖాన్‌కు కూడా ఆహ్వానం పలికారు.

దేవరపెట్టే మహాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

పెద్దగట్టు జాతర సందర్భంగా దేవరపెట్టే మహాయాత్ర పోస్టర్‌ను శనివారం యాదవ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పయ్యావుల వెంకన్న యాదవ్, యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ్య, గాదరబోయిన లింగయ్య, చిలుకల లింగయ్య, పనికిర యాదగిరి, నగేష్, బొబ్బిలి అవిలయ్య, కడెం లింగయ్య, పులిగిల్ల శ్యామ్, చిలుకల కోటిలింగం, గైగుల్ల కొండయ్య, ననుబాల మల్లయ్య, నాతి పరమేష్, వేల్పుల కిరణ్, వల్లపు రమేష్, పాక కుమార్ తదితర యాదవులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంచడానికి నరేంద్ర మోడీ వారియర్స్ పరీక్షాపై చర్చ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కడియం సోమక్క చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కడియం రామచంద్రయ్య అన్నారు. తిరుమలగిరి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన విద్యార్థులకు చిత్రలేఖన పోటీలలో పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, ఉపేంద్ర, రాజేశ్వరి, బుద్ధ ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు దీన్‌దయాల్, యాదగిరి, కొండ సోమయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని ధర్నా

నవతెలంగాణ-చండూర్

చండూర్ మున్సిపల్ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు, డ్రైవర్లు, బిల్ కలెక్టర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం పాల్గొని మాట్లాడారు. ప్రతినెల సక్రమంగా జీతాలు అందడం లేదని, సంక్రాంతి పండుగ ఎలా జరుపుకోవాలని కార్మికులు ఇబ్బందులు పడ్డారన్నారు. మున్సిపల్ కార్మికుల బాధలు మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతం అందక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గత 11 నెలల పెరిగిన జీతం, ఏరియస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ కార్మికులు వెంకటమ్మ నాగరాజు, సైదులు, రామచంద్రం, లింగస్వామి, బోడ రాము, ఎల్లమ్మ కృష్ణయ్య, పెద్ద వెంకన్న, దానయ్య, చంద్రమ్మ ఎల్లమ్మ, ముత్తయ్య, అలివేలు, రవమ్మ పాల్గొన్నారు.



కందగట్ల జెడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని కందగట్ల జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు .5 గురు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేశాధారణ తో విధులు నిర్వర్తించారు.శృతి,శరణ్యస్పందన,రమ్య స్రవంతిలు అధికారులుగా వ్యవహరించారు.ఈ .కార్యక్రమంలో హెచ్ఎం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్స్ కార్మికులు సంఘటితంగా ఉండాలి

- డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రయివేట్ ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్ కార్మికులు సంఘటితంగా ఉండాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ అన్నారు.శనివారం స్థానిక జీవివి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ప్రయివేట్ ఎలక్ట్రీషియన్‌టెక్నీషియన్స్ యూనియన్ నాలుగవ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు.యూనియన్ ఏర్పాటు చేసి నాలుగేండ్లవుతున్న సందర్భంగా కార్మికులు సంఘటితంగా ఉండి సమస్యలను సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు.కార్మికునికి కష్టం వస్తే ముందుగా సంఘం నాయకునికి తెలియజేయాలని కోరారు.కార్మికులు చేసే పనిలో సంఘటితంగా ఉండటం వల్ల లాభాలు ఉంటాయే తప్ప నష్టాలు ఉండవన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పక్షపాతిగా ఉన్నటు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.సంఘం భవనం కోసం త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి భవన ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రతి కార్మికుడు సంఘం సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలని, సభ్యత్వం తీసుకోవడం ద్వారా పనిచేసేటందుకు వీలుంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా పనిచేసే టైములో ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా పొందే విధంగా చూసుకోవచ్చని చెప్పారు.సంఘం విడదీయడం కోసం అనేక రకాలైన కుట్రలు కుతంత్రాలు చేస్తారని, వాటన్నింటిని తిప్పి కొట్టి కార్మికులంతా ఒక్కటే అనే నినాదంతో ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం విధి నిర్వహణలో మరణించిన, గాయపడిన సభ్యులకు 5వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, కోఆప్షన్ సభ్యులు పెదపంగు స్వరూపరాణి, యూనియన్ అధ్యక్షులు బొమ్మగాని వెంకన్న, రాచకొండ జానయ్య, రవి, శ్రీనివాస్, రాజబోయిన వెంకటేష్, కడారి రాము, పిట్ట లింగయ్య, చీకూరి లక్ష్మణ్, హైమద్, బానోతు రమణ, హజ్మత్, కుర్ర నర్సయ్య, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో కేతపల్లి పీఎసీఎస్ చైర్మెన్ బోల వెంకట్‌రెడ్డి, నాయకులు మాద లింగస్వామి, ఎస్.మల్లారెడ్డి, పెరుమాల శేఖర్, వనం హర్షిని, కంపసాటి శ్రీనివాస్, గాజుల సుకన్య, గార్లపాటి రవీందర్‌రెడ్డి, అల్లి అంజన్‌కుమార్, చాణక్య, పందిరి సతీష్ ఉన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య కోడలు ఇటీవల మృతి చెందారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరెందర్‌రెడ్డి ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్‌రెడ్డితో కలిసి శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు, దుబ్బాక శ్రీధర్, దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సీఐ ఏడుకొండలు పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నాయనవానికుంట గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ యాదవ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు నడ్డి బాలరాజు అమ్మమ్మ బొల్లిగొర్ల మల్లమ్మ ఇటీవల మరణించారు. శనివారం ఆ కుటుంబాన్ని సీఐ కొట్టే ఏడుకొండలుయాదవ్, గౌనీ రాజారమేష్‌యాదవ్ పరామర్శించి మృతురాలికి నివాళ్ళు అర్పించారు. పరామర్శించిన వారిలో పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, పాండునాయక్, బూడిద గోవింద్ యాదవ్, రాజశేఖర్‌యాదవ్, వేంకటేశ్వర్లుయాదవ్, శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

- గ్రంథాలయ చైర్మెన్ మల్లికార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు మౌళిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ ప్రోత్సహంతో పాటు దాతల సహకారం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నల్లగొండ పబ్లిక్ స్కూల్ పూర్వవిద్యార్థులు సూరెడ్డి వెంకట్రామిరెడ్డి, శశికాంత్, భరణి, అశ్విన్లు ముప్ఫై వేల రూపాయాలు విలవచేసే రీడింగ్ టేబుల్, కుర్చీలు సంస్థ చైర్మెన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తున్నందున గ్రంథాలయానికి పాఠకుల తాకిడి పెరిగిందని, వచ్చే పాఠకులకు తగిన సౌకర్యాలు కల్పించుటకు దాతల సహకారం తీసుకుంటన్నట్లు తెలిపారు. నల్లగొండ పబ్లిక్ స్కూల్ పూర్వవిద్యార్థుల స్ఫూర్తితో గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నల్లగొండ గ్రంథాలయానికి పర్నీచర్ అందజేసిన మున్సిఫల్ మాజీ వైస్ చైర్మెన్ సూరెడ్డి సర్వస్వతిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిఫల్ మాజీ వైస్ చైర్మెన్ సూరెడ్డి సర్వస్వతి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోని సమస్యలు తీర్చండి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఎనిమిదో వార్డు మెంబర్ మల్లం మహేష్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. సిరిపురం వెల్లంకి రోడ్డు బీటీ రోడ్డు వెయ్యాలన్నారు. వీధి దీపాలు లేక గ్రామం అంధకారంలో ఉందని తెలిపారు. ఎస్టీ కాలనీలో సీసీ రోడ్డు డ్రయినేజీ లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమ స్యలను వెంటనే తీర్చాలన్నారు. మండల కార్యదర్శి ఆరూరి శ్రీను మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా ఇతర ఖాళీ ప్రదేశాలలో పడేయడం వలన అనారోగ్యం పాలవుతున్నమని తెలిపారు. ధర్నా అనంతరం గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మకు సమస్యల వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు దేశబోయిన నరసింహ, ఎల్లంల బసవయ్య, ఆరూరి దుర్గయ్య గడ్డం సత్తిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, నాతి కిరణ్, ఆరూరి నరసింహ, కొరగొని అంజయ్య, గుర్రం అరుణ్, కూరాకుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛందసంస్థలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ సిలివేరు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుక సందర్భంగా వికలాంగులకు అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు.అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను కట్ చేశారు.పలువుర్ని కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జానీపాషా, తదితరులు పాల్గొన్నారు.

అచ్చమ్మ అకాలమరణం బాధాకరం

పాలకవీడు : మండలంలోని రావిపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గడ్డంసైదులు మాతృమూర్తి బచ్చమ్మ అకాల మరణం బాధాకరమని ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు.ఆ పార్టీ మండల నాయకులు జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్,మండల ప్రధాన్ణకార్యదర్శి నీమానాయక్ ఆమె భౌతిక కాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు రాజు, అందే రాజు,మాజీ సర్పంచ్ దానయ్య, తదితర నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం సైదుల్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నల్లగొండ కలెక్టరేట్: జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా శనివారం జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. నిడమనూరు మండలం పార్వతీపురం గ్రామపంచాయతీ, నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాలను సందర్శించి కంటి వెలుగు పరీక్షల గురించి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నాంపల్లి: జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువులో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు, ఆజాది కా అమృత్ మహోత్సవాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు రిటైర్డ్ ప్రిన్సిపాల్ బోయపల్లి రాంశెట్టి శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాంశెట్టి మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు కర్నాటి శ్రీహరి, కళాశాల అధ్యాపకులు వెంకన్న, రజినీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, ప్రసన్న, సంపత్, శిరీష, కృష్ణ, సైదులు, సురేష్, ఉత్సవ సమితి సభ్యులు శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనారిటీస్ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలను సద్వినియోగం చేసుకొనుటకు మైనార్టీస్ విద్యార్థినిలు వినియోగించుకోవాలని మైనార్టీస్ డోర్ టు డోర్ సర్వేలో మైనార్టీ పాఠశాల ప్రిన్సిపల్ వజ్రమ్మ, అరుణ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని మాల్, గొడుకొండ్ల, కురుమేడు తదితర గ్రామాలలో పర్యటించి మైనార్టీ ఇండ్లకు వెళ్లి మైనార్టీ గురుకుల పాఠశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలోని కని విని ఎరిగినటువంటి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు తెలంగాణ రాష్ట్రం మొత్తం 34 జిల్లాలలో 31 జిల్లాలో మైనార్టీలకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేసినప్పటికీ నామమాత్రంగా విద్యార్థులు చదువుతున్నారని తప్పనిసరిగా మైనార్టీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీస్ ఉపాధ్యాయులు ఇస్మాయిల్, రమేశ్వరి, సరిత, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు, లింగ నిర్ధారణ అరికట్టాలి

మర్రిగూడ: బాల్యవివాహాలు, లింగనిర్ధారణ పరీక్షలను అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద అన్నారు. శనివారం మర్రిగూడ మండలం అజ్జలాపురం గ్రామంలో బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బేటీ బచావో– బేటీ పడావో" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, ఆడపిల్లల్ని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదేండ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె బాలికల చేత ర్యాలీ నిర్వహించి, బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండేటి కారు అనసూయ అంజయ్య, ప్రధానోపాధ్యాయులు మంజులత, ఏఎన్ఎం ఫైమిన్, అంగన్వాడీ టీచర్ శోభారాణి, జయమ్మ, ఆశా వర్కర్ వెంకటమ్మ, గ్రామ పెద్దలు, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి దారుల సంఘం–రైతుల అభివృద్ధికి తోడ్పాటు

నవతెలంగాణ–కేతపల్లి

రైతు ఉత్పత్తిదారుల సంఘం, రైతుల అభివృద్ధికి తోడ్పాటని కేతపల్లి మండలం భీమవరం గ్రామసర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు వేదిక నందు కొత్త రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు, ప్రమోషన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటూ. .పంటల ఉత్పత్తులను దూర ప్రాంతాలకు అమ్మడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్ శ్రీ పంకజ్ మాల్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరు కలిసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని దాని ద్వారా ఆర్థిక అభివృద్ధి ని సాధించాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ. యం.ఉమేష్ గారు,గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు జి. వెంకటయ్య గారు,చిమూట వెంకన్న యాదవ్ గారు,అస్తిత్వ వెల్ఫేర్ ఫౌండేషన్ స్టాఫ్ శివ ప్రసాద్,జయంత్ కుమార్,శ్రీ సుష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి

నిడమనూరు: మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతిగృహానికి సొంత భవనం నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అన్నెబోయిన కొండల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ హెచ్. ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన నిడమనూర్‌లో ఉన్న ఒకే ఒక్క వసతిగృహానికి సొంత భవనం లేదని, దీంతో కనీస మౌలిక వసతులు లేని అద్దె భవనంలో హాస్టల్‌ను నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హాస్టల్ నిర్వహణకు అనుకూలంగా లేని రేకుల షెడ్డులో చలికి, వానకు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకుండా ఉండడం శోచనీయమన్నారు. మండల కేంద్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శి నల్లగంతుల యాదగిరి, మండల నాయకులు ఉప్పు కనకయ్య, తెలకపల్లి యాదయ్య అన్నెబోయిన నాగరాజు, కంచుకట్ల శివ, పాల్వాయి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ–దేవరకొండ

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం మన ఊరు– మన ప్రభుత్వం –మన పథకాలు– కార్యక్రమంలో భాగంగా మండలంలోని జరుపుల తండాలో రూ. 25 లక్షల సీసీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథతో ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగునీరు అందించడం



జరుగుతుందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య టీపీ యాన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జర్పుల సరియానాయక్, ఉపసర్పంచ్ కోటేష్, జైహింద్‌రెడ్డి, వాక్యా నాయక్, ఐదయ, వెంకట్‌రెడ్డి, పరమేష్, బొడ్డుపల్లి కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ శంకర్ ,బద్యా నాయక్, భాస్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ–దేవరకొండ

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలా పర్వతరెడ్డి భవనంలో జరిగిన నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భూస్వామ్యం, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు త్యాగాలతో ఏర్పడినది సీపీఐ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ



నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. రైతులను ఇబ్బందులను గురి చేస్తున్న పాలకుల విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. దేవ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్ల నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకట రమణ, తూము బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, ఎస్.కనకాచారి, వెంకటయ్య, పాండురంగారెడ్డి, ఉప్పునుంతల వెంకటయ్య, జయరాములు, రామస్వామి, వల్లమళ్ల ఆంజనేయులు, వెంకటరాము లు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దళితనాయకునిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ–చిట్యాలటౌన్

దళిత సంఘం జిల్లా నాయకుడు పోకల దేవదాస్‌ను అవమానించిన సంఘటనను ఉన్నతాధికారులు విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం చిట్యాల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్‌కి మెమోరాండం అందజేసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడారు. కమిషనర్ ఆహ్వానం మేరకు కంటివెలుగు కార్యక్రమానికి వెళ్లిన దళిత జిల్లా నాయకుడు పోకల దేవదాసును ఇది అధికార పార్టీ కార్యక్రమం అని ప్రతిపక్షాలు రావొద్దని ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటనపై అధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోకల అశోక్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా నాయకులు ఎరసాని గోపాల్‌మాదిగ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల ఏసురత్నం, ఎడ్ల మహిలింగం యాదవ్, మేడి సంతోష్, ప్రజా సంఘాల నాయకులు నిమ్మనగోటి అంజయ్యప్రజాపతి, షేక్ షరీఫ్, ప్రజాసంఘాల నాయకులు జాలా కృష్ణయ్య యాదవ్, జాలా స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు –మన బడి ఏఈను నియమించాలని కలెక్టర్‌కి వినతి

నవతెలంగాణ–తిరుమలగిరిసాగర్

తిరుమలగిరి సాగర్ మండలంకు మనఊరు మన బడి పనులకు ఎంబీలు చేయడానికి ఏఈను వెంటనే కేటాయించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డికి శనివారం ఎల్లాపురం తండా ఎస్ఎంసీ చైర్మన్ కొర్ర శంకర్ నాయక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం



ప్రారంభించి 8 నెలలు అవుతున్న తిరుమలగిరి సాగర్ మండలంలోని పాఠశాలలో పని చేసిన పనులకు ఎంబిలు చేయడానికి ఏఈలు లేక స్కూల్ చైర్మన్లు బడిలో చేసిన పనులకు డబ్బులు రాక తీవ్రఇబ్బందులు బడుతున్నారన్నారు. మండలంలో రెండు మోడల్ స్కూల్ క్రింద సెలెక్ట్ చేశారని, ఆ స్కూల్ పనుకు కూడా ఆగిపోయాయని అన్నారు. పక్క మండలంలో మన ఊరు మన బడికి ఏఈలు అందుబాటులో ఉన్నారని, మా మండలంలో కూడ మన ఊరు మన బడి కి ఏఈలు అందుబాటులో ఉంబడే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు.

జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు

నవతెలంగాణ–మాదుగులపల్లి

మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్ల ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ పీ.నరసింహనాయక్ అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం వారోత్సవాలను నిర్వహించారు.



ఈ వారోత్సవాల్లో భాగంగా బాలికలకు బాల్యవివాహాలు, అక్రమ దత్తత, బ్రూన హత్యలు, అక్రమ రవాణా, విద్యాబుద్ధులు, ఆరోగ్యం, పోషకాహారం గురించి బాలికలకు అవగాహన కల్పిస్తూ వారికి సమాజంలో జరిగే పలు అసాంఘిక కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ వారోత్సవాలను ఉద్దేశించి బాలల హక్కుల గురించి పలువురు బాలికలకు ఉపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాసాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి బాలికలకు బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ సూపర్వైజర్లు నాగమణి, రజిని, పాఠశాల బోధన సిబ్బంది శ్రీలత, వినోద, అంగన్వాడీ టీచర్లు సుశీల, మరియమ్మ బాలికలు పాల్గొన్నారు.

ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేయడం సరికాదు

నవతెలంగాణ –చింతపల్లి

దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎవరికి తెలియ కుండ లోలోపల కమిటీలు వెయ్యడం సరికాదని టీపీసీసీ మెంబర్ కెతావత్ బీల్యా నాయక్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక పక్ష నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు అందరి నిర్ణయం ప్రకారమే వెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జేబీఎం జిల్లా అధ్యక్షుడు మద్దిమడుగు నెల్సన్, కిరణ్ నాయక్,హరి నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం వేదిక బీఆర్ఎస్‌కు పునాది

- జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ–మర్రిగూడ

ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ మొదటి బహిరంగ సభ పార్టీ మనుగడకు పునాది వంటిదని ఆ పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సభలు నిర్వహించడంలో కేసీఆర్ దిట్ట అని, ఖమ్మం సభలో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఏకతాటిపైకి తెచ్చి సభను విజయవంతం చేశారని తెలిపారు. ఆ సభ ద్వారా మేధావి వర్గం, రాజకీయ విశ్లేషకులు సైతం బీఆర్ఎస్, కేసీఆర్ శైలి గురించి చర్చలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కేసీఆర్ నాయకత్వాన్ని పలు రాష్ట్రాలు కోరుకుంటున్నాయని, తెలంగాణ మాదిరిగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు తమ రాష్ట్రాలలో అమలు కావాలని ఆశిస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి గట్టి ప్రత్యర్థిగా నిలిచి దేశ రాజకీయాలలో ఒక మహోన్నత శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అంగన్వాడీ కేంద్రాలకు సన్నబియాన్ని సరఫరా చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంగన్వాడి కేంద్రాల్లో సన్న బియ్యాన్ని సరఫరా చేసి బాలింతలకు, చిన్న పిల్లలకు పోషకాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయంలో డీఏవో రాధాకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో సన్న బియ్యం సరఫరా చేయాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలింతలకు ఇస్తున్న మెనూ ప్రకారం భోజనం అందించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు రావాల్సిన టీఏడీఏలను తక్షణమే ఇవ్వాలన్నారు. గ్యాస్, భోజన బిల్లులను నెలకు ఒకసారి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, టౌన్ అధ్యక్షులు వదుద్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటీ సభ్యులు ఆకాష్, ఉపేందర్, సమాద్, కోటేష్, అరవింద్, సంతోష్, తరుణ్, హనుమంతు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణ్‌ను కలిసి హరిశంకర్‌గౌడ్

నవ తెలంగాణ -మోటకొండూర్

కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు, బీజేపీ జాతీయ ఓ బి సి మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్‌ను తన నివాసంలో శనివారం భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ కలిశారు. ఆయన్ను శాలువాతో సన్మానించారు.

గీత కార్మికులకి గాయాలు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



గీత కార్మికునికి గాయాలైన సంఘటన భువనగిరి మండలం గౌస్ నగర్‌లో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. గౌస్‌నగర్ గ్రామానికి చెందిన రాగిరి మల్లయ్య శనివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి తాటిచెట్టులో సాగం వరకు వచ్చాడు. పక్కన ఇరుగుపొరుగు వారు చూసి గ్రామస్తులకు సమాచారం అందించడంతో అందరూ కలిసి అతన్ని జేసీబీ సహాయంతో కిందికి దించారు. అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అందించి, ఇంటికి తీసుకొచ్చారు.

కేసీఆర్‌కు అండగా నిలవడం అంటే అభివృద్ధికి అండగా నిలిచినట్లే...

రామన్నపేట : బిఆర్ఎస్ పార్టీలో చేరి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడడం అంటే సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి అండగా నిలబడడమేనని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు శనివారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు అందుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలో చేరిన వారిలో గురిగే శంకరయ్య, తోటకూర అంజయ్య, మల్లయ్య, కొండ వెంకటేశం, మోటే శ్రీను, గొరిగే కృష్ణ, కొండ పరశురాములు, గొరిగే రవి, రమేష్, గోరిగే రాజు, శ్రీశైలం, బాలరాజు, మహేష్, యాట అనిల్, సాయి, నిఖిల్, యశ్వంత్,వినీత్, తదితరులున్నారు.

విధివిధానాలపై ఉత్కంఠ

- చర్చోపచర్చలలో ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిన నేపథ్యంలో విధివిధానాల రూపకల్పనలో ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. ఇవి ఎలా ఉండనున్నాయి? నిబంధనలు ఎవరికి వర్తించనున్నాయనే ఉత్కంఠ ఉపాధ్యాయ వర్గాల్లో నెలకొంది. పాత విధానంలోనే ప్రక్రియ కొనసాగనుందా? 317 జీవో అమలు, కొత్త జిల్లాలకు క్యాడర్ స్ట్రెంత్, రేషనలైజేషన్ బదిలీల ప్రక్రియపై ఏమైనా ప్రభావం చూపనుందా?అనే చర్చ కొనసాగుతోంది.

ఇదీ ప్రక్రియ..

ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్జీటీ)లు స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ)గా, ఎస్ఏలు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందుతారు.ఎస్ఏ పదోన్నతులు జిల్లావారీగా, ప్రధానోపాధ్యాయులవి..మల్టీజోన్ వారీగా ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ ఉండనున్నాయి. ఎస్జీటీలు డీఎస్సీలో సాధించిన మెరిట్, రోస్టర్ విధానాలను పదోన్నతులకు ప్రామాణికంగా తీసుకొంటారు. యాజమాన్యాల (ప్రభుత్వ, స్థానిక సంస్థలు) వారీగా ప్రక్రియ కొనసాగనుంది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఆయా రిజర్వేషన్లను అనుసరించి 15, 7 శాతాలు జిల్లాలో భర్తీ అయ్యేలా చూస్తారు. పదోన్నతుల భర్తీలో మంజూరు చేసిన ఉద్యోగాల్లో 70 శాతం పదోన్నతులతో, 30 శాతం నియామకాల ద్వారా చేపట్టనున్న విషయం తెలిసిందే. బదిలీల విషయానికొస్తే..ప్రస్తుతం పనిచేస్తున్న చోట ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్నవారికి వర్తింపజేశారు. పోస్టులు కేటాయించే క్రమంలో సీనియారిటీకి ప్రాధాన్యమిస్తారు. ప్రధానోపాధ్యాయులకు మాత్రం ఐదేళ్లు ఒకే దగ్గర విధులు నిర్వర్తించినవారికి బదిలీ వర్తిస్తుంది.

ఎవరికి లాభం.. ఎవరికి నష్టం

ప్రస్తుతం 317 జీవో చుట్టే చర్చ సాగుతోంది.317 జి.ఓ వలన స్థానికతను కోల్పోయాం అని, జిల్లా అలకేషన్లో అన్ని ఖాళీలు చూపించలేదని, అప్పటి స్టేషన్ పాయింట్లు కేటాయించి, బదిలీల్లో అవకాశం ఇవ్వాలని ఒకవైపు, బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ కేసులు తేల్చినాకే షెడ్యూల్ విడుదల చేయాలనే డిమాండ్ మరోవైపు ఉంది. 317 జీవోతో కొత్త జిల్లాల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసిన తర్వాత జరిగే ఈ బదిలీల్లో మొదటి ప్రాధాన్యం నాన్ స్పౌజ్ కేటగిరీఉపాధ్యాయులకివ్వాలని,కొత్త జిల్లాల్లో భౌగోళిక పరిధి తగ్గినందున స్పౌజ్ ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు కేటాయించవద్దని నాన్ స్పౌజ్ ఉపాధ్యాయుల వాదన.అదేవిధంగా బదిలీలకు సంబంధించి గతంలో ఉన్నట్లే విధివిధానాలు ఉంటాయా?, రేషనలైజేషన్ ప్రక్రియ ఉంటుందా, ఇటీవల చేపట్టిన క్యాడర్ స్ట్రెంత్ బదిలీల్లో స్థానచలనం జరిగిన వారిపై ప్రభావం ఉండనుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.తాజాగా చేపట్టనున్న బదిలీల్లో భాగంగా.. సీనియారిటీ విషయంలో ఆందోళన చెందుతున్నారు. తమకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలతో విజ్ఞప్తులు చేయిస్తున్నట్లు సమాచారం. భాషా పండితుల పోస్టుల అప్‌గ్రేడ్, పదోన్నతుల అంశం న్యాయస్థానంలో ఉండటంతో ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్తుందని ఎదురుచూస్తున్నారు. వారు మాత్రం మిగతా వారితోపాటే తమకూ ప్రక్రియ వర్తింపజేయాలని లేనిపక్షంలో 9,10 తరగతిలో బోధించమని, పదవ తరగతి మూల్యాంకనం బహిష్కరిస్తామని ఇటీవలే విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం చేసి చెప్పడం జరిగింది. ఇవన్నీ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖకు కత్తిమీద సాములాగా ఉంది. ఏడేళ్ళ తర్వాత నిర్వహించే పదోన్నతులు కాబట్టి ప్రభుత్వం న్యాయ పరమైన చిక్కులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అనుకుంటుంది. బదిలీల ప్రక్రియ ఈ నెల 24 నుంచి మొదలు పెట్టి 35 రోజుల్లో పూర్తి చేయాలనుకుంటుంది.

అందరికీ అవకాశం ఇవ్వాలి

టీ. నరసింహా మూర్తి (టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు, నకిరేకల్)



ఉపాధ్యాయులందరికీ బదిలీకి దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలి.బదిలీలకు కటాఫ్ తేదీ డిసెంబర్ 31 లేదా జనవరి 31 గా నిర్ణయించాలి.బదిలీ అనంతరం అందరినీ కొత్త పాఠశాలలో రిపోర్ట్ చేసి తిరిగి డిప్యూటేషన్ పై ప్రస్తుత పాఠశాలలో రిలీవర్ వచ్చేవరకు కొనసాగాలని ఉత్తర్వులు ఇవ్వాలి. బదిలీలు, పదోన్నతుల సీనియారిటీ లిస్టులు లోపాలు లేకుండా తయారు చేయించి అప్పీల్స్ కు తగిన సమయం ఇవ్వాలి. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, ఎలాంటి సమస్యలు రాకుండా పారదర్శకంగా వెబ్ కౌన్సిలింగ్ చేపట్టాలి.



మంత్రి ఎర్రబెల్లిని కలిసిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్

నవ తెలంగాణ-మోత్కూరు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం హరిపిరాలలో ఉన్న ఆయిల్ ఫాం నర్సరీ వరకు బీటీ రోడ్డు కోసం మంత్రి దయాకర్ రావు రూ.1.25 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. నర్సరీ నుంచి ఫ్యాక్టరీ మీదుగా చెర్లపాలెం వరకు బీటీరోడ్డు కోసం కోరగా త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఎండి.సురేందర్, జీఎం సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

నవతెలంగాణ-డిండి

వచ్చేనెల 15న సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని నిండి మండల కేంద్రంలోని సేవాలాల్ దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆ సంఘం మహిళ అధ్యక్షురాలు రాత్లాత్మానికి బాయ్ అన్నారు శనివారం స్థానిక సేవాలాల్ దేవాలయం వద్ద మండల బంజారా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు రత్లావత్ మానికి బాయ్ మాట్లాడుతూ.. డిండి మండలంలోని బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గుడి ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ లేనందున తరచూ ఎవరో ఒకరు గుడి స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. ఇట్టి విషయాన్ని బంజారా నాయకులు చర్చించి గుడి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని కమిటీ సభ్యులు అందరూ కలిసి తీర్మానం చేయడం జరిగిందని ఆమె అన్నారు. జరూపుల తిరుపతి నాయక్ మాట్లాడుతూ మా బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ గుడి డిండి మండల హెడ్ కోటర్స్ లో గత 15 సంవత్సరాల నుండి జయంతి ఉత్సవాలు చేసుకుంటా వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మూడవ బీముడు నాయక్, రామునాయక్, పడమటి తండ వీఎస్ఎస్ చైర్మన్ మునావత్ శంకర్ నాయక్, పెద్దతండ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్ నాయక్, బురాన్ పుర తండా కాట్రావత్ రాజు, నగరదుపు తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, శ్యామలబాయి తండ ఉపసర్పంచ్ మూడవ తిరుపతి నాయక్, ఆర్టిఐ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూరు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ కోరారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో వార్డులవారీగా ప్రజలకు కంటిపరీక్షలు చేస్తున్నామని, పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. మండలంలోని పాలడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య, మండల ప్రత్యేకాధికారి యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీటీసీఆకవరం లక్ష్మణాచారి, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, వైద్యాధికారి హేమంత్ కుమార్, ఎన్విరాన్ మెంట్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడ ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సురేష్ నాయక్

నవతెలంగాణ -దేవరకొండ

లంబాడాల ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నేనావత్ సురేష్ నాయక్ ను నియమించారు. దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండాకు చెందిన సురేష్ బీహెచ్ఈఎల్ డిప్యూటీ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన జాతి కోసం నిరంతరం అంకితభవంతో పనిచేస్తానన్నారు. అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సమన్వయకర్త గు గు లోతు రమేష్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రీటింగ్ కార్డ్స్ పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .



మండలంలోని కొలను పాక గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులకు ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం గ్రీటింగ్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు దూసరి గణేష్ ,చిట్టబోయిన ప్రవీణ్ ,పంబాల శివ, క్రాంతి దర్శనం, పెద్ద బోయిన రాజు, ఎల్ల క్రాంతి, పిట్టల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలంలో మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీ రుణాల కోసం మండలంలోని పది గ్రామాల నుంచి 25 మంది దరఖాస్తు చేసుకోగా 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. మోత్కూరు ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకుల మేనేజర్లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గతంలోఏవైనా ప్రభుత్వ స్కీంల నుంచి రుణాలు తీసుకున్నారా, ఇతర ఏవైనా రిమార్కులు ఉన్నాయా అన్నది ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో రవూఫ్ అలీ, ఏపీజీవీబీమేనేజర్ విష్ణువర్ధన్, ఎస్‌బీఐ మేనేజర్ సురేందర్ పాల్గొన్నారు.



కడదాకా కమ్యూనిస్టుగా బతికిన నాగేశ్వరరావు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డి.జహంగీర్

నవతెలంగాణ -అడ్డగుడూర్

సీపీఐ(ఎం) మండల నాయకులు మండల నాగేశ్వరరావు కడదాకా కమ్యూనిస్టుగానే బతికారని, ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. శనివారం నాగేశ్వరరావు భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతగా పని చేసి పార్టీ కార్యక్రమలను అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు నాగేశ్వరరావు అని కొనియాడారు. మండల కేంద్రానికి బునాది గాని కాల్వ విషయంలో అనేక సార్లు కార్యక్రమాలు రూపొందించిన నాయకులు నాగేశ్వరరావు అని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ: మండల నాగేశ్వరరావు విద్యార్థి,యువజన సంఘాలలో పని చేసి నిత్యం ప్రజలకోసం ప్రజలను చైతన్య పరచడం కోసం ప్రజానాట్యమండలిలో రాష్ట్ర స్థాయిలో పని చేసిన నాయకుడు అన్నారు. .నాగేశ్వరరావు ఆశయం సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, తిరుమలగిరి మండల కార్యదర్శి కడెం లింగయ్య, మండల కార్యదర్శి బుర్రు.అనిల్ కుమార్, మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, ఎర్ర భూపాల్ రెడ్డి, కందుల ఐళ్లమళు ,,భూపతి నర్సయ్య, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ పట్ల సామాజిక అవగాహన కోసం స్నేహిత

- రెండో విడత కార్యక్రమం
- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



బాల బాలికల రక్షణ పట్ల సామాజిక అవగాహన కలిపించడం కోసం 'స్నేహిత' రెండవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్నేహిత రెండవ విడత కార్యక్రమానికి సంబంధించి అంగన్వాడీ, సూపర్‌వైజర్లు, సీడీపీఓలతో కూడిన టీం సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల బాలికల భద్రత, సామాజిక సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాలపై జిల్లాలో స్నేహిత అనే కార్యక్రమానికి గతేడాది జూలై 14న శ్రీకారం చుట్టామన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని అందరూ స్వచ్ఛందంగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేశారన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గత జూలై 14 నుండి అక్టోబర్ మాసం వరకు జిల్లాలోని 271 హైస్కూల్స్ లలో 6 నుండి 10 వ తరగతి చదువుతున్న 43 వేల మంది విద్యార్థులకు విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, ఐసీడీఎస్, వైద్య శాఖ, వ్యవసాయ శాఖల అధికారుల సమన్వయంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్నేహిత మొదటి విడుత కార్యక్రమం కస్తూరిబా మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, హైస్కూల్స్‌లలో విద్యార్థులకు రక్షణ, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించామన్నారు. పిల్లలకు కావాల్సిన ధైర్యం, ప్రేరణ అందించడమే స్నేహిత ఉద్దేశమని అన్నారు. అదే స్ఫూర్తితో స్నేహిత రెండవ విడుత కార్యక్రమం ఈనెల 24, 27, 28, 30 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ విడతలో ఒకటి నుండి ఐదవ తరగతి చదివే 221 ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన 17 వేల మంది బాల బాలికలకు మండలానికి 2 చొప్పున ఏర్పాటు చేసిన 38 టీములతో అవగాహన కలిపిస్తున్నట్టు తెలిపారు. టీములో ఇద్దరు అంగన్వాడీ టీచర్లు, ఒక సూపర్వైజర్ ఉంటారని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో స్థానిక ప్రజాప్రతినిధులను మమేకం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మంచి ఆహారం, పరిసరాలపై అవగాహన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్య ప్రాముఖ్యత, ఆత్మ రక్షణ, సోషల్ మీడియాలో జరిగే నేరాలపై జాగ్రతలు తదితర అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల బాధ్యత కూడా చాలా వుందని, వారు కూడా తమ పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు సెల్ ఫోన్లలో ఉపయోగించే ఇంటర్నెట్ యాప్లపై పర్యవేక్షిస్తుండాలని, సోషల్ మీడియా దుర్వినియోగం, వాటి దుష్ఫలితాలపై పిల్లలకు వివరించాలని తెలిపారు. స్నేహిత కార్యక్రమాలపై త్వరలోనే యాప్ తీసుకురానున్నట్టు తెలిపారు. అలాగే శుక్రవారం సభల ఏర్పాటు ద్వారా మాతా శిశువుల ఆరోగ్యం, సంరక్షణ, పోషక ఆహారం పట్ల అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందే టీము సభ్యులు బాల బాలికల స్థాయిలోనే వారికి అర్థమయ్యే రీతిలో అవగాహన కలిగించాలని సూచించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ మాట్లాడుతూ, స్నేహిత మొదటి విడుత కార్యక్రమం ఇచ్చిన స్ఫూర్తితో రెండవ విడుత ప్రారంభించడం జరుగుతున్నదని, అలాగే ప్రభుత్వ పాఠశాలలే కాకుండా ప్రయివేటు పాఠశాలల బాలలకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా ఐసీడీఎస్ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఒక వినూత్న ఆలోచన చేసి స్నేహిత కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారని, మొదటి విడుత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లుగానే రెండవ విడుత కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ విష్ణు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాళు, బాలల సంరక్షణ అధికారి సైదులు, సీపీడీపీఓలు, అంగన్వాడీ సభ్యులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సత్తిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి పీఏసీఎస్ మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు డొంకెన ప్రభాకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డి, మోర నర్సిరెడ్డి, డొంకెన అశోక్ , పాల సంఘం మాజీ చైర్మన్ మోర రామ్ రెడ్డి, వార్డు సభ్యులు వల్లందాస్ పరమేష్, జిన్నా నరసింహ, జూపల్లి నరసింహ, నకిరేకంటి సుధాకర్ , షాబీర్, కైతపురం అంజనేయులు, కరుణాకర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్,జెడ్పి వైస్ చైర్మెన్ బిక్కు నాయక్ కోరారు. శనివారం మండలంలోని బాబుల బాబులా నాయక్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకుని అద్దాలు, మందులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచ్ మాలోతు రమేష్ నాయక్, ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్సింలు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి,బానోతు భాస్కర్ నాయక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలో ప్యారారం గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను శనివారం ఎంపీపీ చిమ్ముల సుదీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మంజూరు సీసీ రోడ్డును ప్రారంభించామని ,అన్నారు.ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ రెడ్డి,ఎంపీడీఓ సరిత,సోషల్ మీడియా కన్వీనర్ చింతల మహిపాల్,కార్యదర్శి సురేంద్ర,గ్రామస్తులు శ్రీరాములు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



మనోధైర్యం అవసరం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మానవుడికి మనోధైర్యం అవసరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు .శనివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు శాంపురం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోన్రాజు వెంకటేశ్వరరాజు ,నాయకులు కంతి నాగరాజు ,వెంకటేశ్వర రాజు, మురళి ,అనిల్, ఐలయ్య ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్ లేదని ఫైన్ వేయొద్దని నిరసన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి హెల్మెట్ లేదని ఫొటోలు కొట్టి ఫైన్ వేయొద్దని కోరుతూ యువజన కాంగ్రెస్ ముచ్చల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ట్రాఫిక్ అధికారులను ఈ విషయంపై నిలదీశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్ళపల్లి రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలని నిరసన

నవతెలంగాణ -ఆలేరు టౌన్



వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలని కోరుతూ ఆవాజ్ పట్టణ కమిటీ, ముస్లిముల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ నాయకులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 1647 లోని 13 ఎకరాల 38 గుంటలు వక్ఫ్‌బోర్డు భూమిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ భూమి విషయంలో హైకోర్టు తీర్పు వక్ఫ్‌బోర్డుకు అనుకూలంగా ఉన్నప్పటికీ తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వివరించారు. దీనివలల్ల కోట్లాది రూపాయల విలువగల భూమి అన్యాక్రాంతమవుతుందన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో భూపాల్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఈవిషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ , మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎంఏ ఎజాస్, ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి.సలీం, మాజీ ఎంపీటీసీ ఎండి.జైనోద్దీన్, గ్రామ మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ మజర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు, ఆవాజ్ జిల్లా నాయకులు బద్రుద్దీన్ , రఫీ , అఖిల్, గౌస్, మహమ్మద్, ఫెరోజ్, రసూల్ , ఖలీలు, మొహమ్మద్ ,ఉస్మాన్ ,ఇమ్రాన్ ఖాన్, సయ్యద్ ,అక్బర్, పాషా ,మహమ్మద్ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామరం



తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారని, దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మర్యాల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు ఉచితంగా అద్దాలను మందులు అందజేస్తున్నారన్నారు. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అంధత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, మండల పార్టీ వెంకటేష్ గౌడ్,ఎంపిడిఓ సరిత,సర్పంచ్ దామోదర్ గౌడ్,ఎంపీటీసీ అనిత కావ్య ఈశ్వర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నే శ్రీధర్, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ శాఖ ఈదులకంటి రాజిరెడ్డి,కార్యదర్శి రామాంజరెడ్డీ, వార్డు సభ్యులు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి

- జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషిచేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆ సంఘం మండల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తొర్పునూరి సాయిలుగౌడ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా సుక్క స్వామి, కోశాధికారిగా వనం రుషి, ఉపాధ్యక్షునిగా తమ్మకొండ నవీన్‌కుమార్, గంగాపురం కాటంరాజుగౌడ్, సహాయకార్యదర్శిగా కత్తుల ప్రవీణ్, రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులుగా విశ్వనాథ చంద్రశేఖర్, చింతల గణేశ్, మెట్టు రామచంద్రారెడ్డి, కందగట్ల కృష్ణ, ఉడుగు రమేశ్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్, కత్తుల రవితోపాటు మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జక్క చలమందరెడ్డి, నందగిరి పరమేశ్, కానుగు వెంకటేశ్, బాలనర్సింహా, నల్లంకి మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబానికి ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

- ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శనివారం మృతుని కుటుంబాన్నిప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులు పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాగిర్తి రాజిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సందుల భాస్కర్ గౌడ్, సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి ,ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, కాలే సుమలత ఎడ్ల బాలలక్ష్మి తిరుమలేష్ ,జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్, నరేందర్, ప్రమోద్ సింగ్, జానకి రాములు, మోత్కుపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని గంజ్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ హై స్కూల్ లో 8, 9, 10వ తరగతి చదువుతున్న 410 మంది విద్యార్థులకు శనివారం యువ టీం కన్వీనర్ సూదగాని రాజు స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూదగాని రాజు మాట్లాడుతూ 2009 లో స్థాపించిన యువ టీం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామచంద్ర మూర్తి, ఉపాధ్యాయులు పాశం కృష్ణమూర్తి, శ్రీనివాస్, యువ టీం సభ్యులు పొత్నక్ సన్నీ, పట్నం ప్రణయ్, దేశెట్టి సాయి చరణ్, సాల్వేరు మహేష్, ఎదుగని సాయి, జంగిటి వరుణ్ పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠిన చర్యలు

- గుట్ట ట్రాఫిక్ సిఐ శివశంకర్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ శివశంకర్ తెలిపారు .శనివారం పోలీస్ కమిషనర్ చౌహన్ ఆదేశాల మేరకు పట్టణంలోని పాతగుట్ట చౌరస్తాలో నెంబర్ ప్లేట్ లేని,అక్రమ నెంబర్ ప్లేట్ కలిగిన,నెంబర్లు వేసిన వాహనాలను జప్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో వాహనానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కూడా అంతే ముఖ్యమని అన్నారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు మళ్లీ చలాన్లు విధించి,మొత్తం పాత చలాన్లు కలిపి కట్టించడమే కాకుండా,సరైన రీతిలో నెంబర్ ప్లేట్లు వేయించిన తర్వాత వాహనాలను విడుదల చేస్తామన్నారు యాదాద్రి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. చాలావరకు నేరస్తులు నేరం చేసే క్రమంలో నెంబర్ ప్లేట్ తీసేసి తిరుగుతున్నారని అలాంటి నేరస్తులకు అవకాశం ఇవ్వకూడదని,అందుకే స్పెషల్ డ్రైవ్ రెగ్యులర్గా చేస్తున్నామన్నారు.ట్రాఫిక్ పోలీసుల సహకరించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదరపు ఇన్స్పెక్టర్ యాదగిరి ,ఎస్సైలు మహేష్ ,శ్రీనివాస్ ,శివకుమార్ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రజా దర్బార్‌ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పాలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు.47 దరఖాస్తులు అందాయని తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజాధర్బార్‌కు దరఖాస్తుదారుల హాజరయ్యారు. సంబంధిత అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

కుంట శిఖం భూమి కబ్జా చేసిన రియల్టర్

- తన వెంచర్లో కలిపేసి ప్లాట్లు చేసి అమ్మిన వైనం
- రూ.50 లక్షల విలువ ఉంటుందంటున్న స్థానికులు
- సర్వే చేయించి హద్దురాళ్లు తొలగించిన తహసీల్దార్

నవతెలంగాణ-గుండాల



గుండాల మండల కేంద్రంలోని ఓ రియల్టర్ కుంట శిఖం భూమిని కబ్జా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి తన భూమి పక్కనే ఉన్న కుంట శిఖం భూమిని కబ్జా చేసి తన భూమిలో కలిపేసుకున్నాడు. తన భూమితో పాటు ఆ భూమిని కూడా వెంచర్ చేసి ప్లాట్లు చేసి అమ్మేశాడు.ఆ విషయం ఆనోటా ఈనోటా బయటకు పొక్కడంతో తహసీల్దార్ సర్వే చేయించి కబ్జాకు గురైన కుంట శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గెస్ట్ హౌస్ వెనకాల సర్వే నంబర్ 905లో మేళకుంట శిఖం భూమి ఉంది.కుంట శిఖం భూమిని ఆనుకునే సర్వే నంబర్ 904లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి పట్టా భూమి ఉంది.తన భూమి పక్కనే ఉన్న కుంట శిఖం 10 గుంటల భూమిని తన భూమిలో కలిపేసుకుని వెంచర్ వేసి ప్లాట్లు చేసి అమ్మేశాడు.ఆ భూమి విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.కుంట శిఖంభూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మేడంతో ఈ విషయం కాస్తా బయటకు పొక్కడంతో స్థానికులు కొందరు గుండాల తహసీల్దార్ జ్యోతికి ఫిర్యాదు చేశారు.తహసీల్దార్ సర్వేయర్ తో సర్వే చేయించి కుంట శిఖం భూమి కబ్జాకు గురైనట్టు గుర్తించారు.దీంతో శనివారం తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో క్షేత్రం మీదకు వెళ్లి హద్దురాళ్ల తొలగించి కుంట శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నారు.కొందరు స్థానికుల సహకారంతోనే ఈ తతంగమంతా నడిచిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా ఆ కుంట భూమిలో 5 ప్లాట్ల వరకు వేసి అమ్మేయడంతో వాటిని కొనుక్కున్న వారు తీవ్రంగా నష్టపోయారు. ప్లాట్లు కొనుక్కొని నష్టపోయిన వారు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. ఆమె వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు,రెవెన్యూ సిబ్బంది రాజు,లక్ష్మయ్య,భిక్షం,అనిల్,బాలరాజు తదితరులు ఉన్నారు.